తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శనివారం 05 ఏప్రిల్ 2025 | పేజీలు-18

## ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కల్గి ఉండాలి


4

# వైద్య వృత్తి చాలా పవిత్రమైనది

- తూప్రాన్ లో ట్రామా కేంద్రం ఏర్పాటు
- ప్రభుత్వ దవాఖానలు ప్రైవేటు దవాఖానల కంటే ధీటుగా ఉండాలి
- పరిశుభ్రమైన వాతావరణంలో వైద్యం జరగాలి
- సి సెక్షన్ ఆపరేషన్లు తగ్గించాలి
- రాష్ట్రవ్యాప్తంగా రీజినల్ క్యాన్సర్ కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించాం
- పేషెంట్లు డాక్టర్ల కస్టమర్లు
- రోగులను ప్రైవేటు ఆసుపత్రులకు రేఫర్ చేయొద్దు
- తూప్రాన్ డయాలసిస్ కేంద్రం ప్రారంభోత్సవంలో
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ.



**మెదక్ (ప్రజాజ్యోతి )**

తూప్రాన్ లోని ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ కేంద్రంన్ని మంత్రి దామోదర్ రాజనర్సింహ శుక్రవారం సంబంధిత జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారు. అనంతరం జిల్లా వైద్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ తూప్రాన్ లో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు వల్ల రోగులకు మంచి జరుగుతుందన్నారు. వైద్య వృత్తి చాలా పవిత్రమైనదన్నారు. ప్రభుత్వ ధవాఖనలు ప్రైవేటు ఆసుపత్రిల కంటే దీటుగా ఉండాలన్నారు. ఆసుపత్రి వాతావరణం పరిశుభ్రంగా ఉండాలని, పరిశుభ్రమైన వాతా వరణంలో వైద్యం జరగాలన్నారు. ఈ సెక్షన్ ఆపరేషన్లు తగ్గించారని ఇంకా కూడా తగ్గాలని వైద్యులకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా రీజినల్ క్యాన్సర్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని దృష్టి సాధించమన్నారు. రోగులను డాక్టర్లు కస్టమర్లుగా ట్రీట్ - మిగతా2లో

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలి




- రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులకు ఇబ్బందులూ లేకుండా ఏర్పాట్లు చేయాలి
- త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ బాధవత్ సంతోష్

నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

## వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి




వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ముస్లిం మైనారిటీ నాయకుడు, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు హబీబ్ ఉర్ రహ్మాన్ ఆధ్వర్యంలో ముస్లింలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జామా మస్జీద్ నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ముస్లింలకు మద్దతుగా బీఎస్పీ పార్టీ నాయకులు మద్దతు తెలిపి ఆందోళనలో పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నాను ఉద్దేశించి ముస్లిం మైనారిటీ నాయకులు హబీబుర్ రెహమాన్, మహమ్మద్ హబీబ్ ఖాన్, ముస్లిం హక్కుల సాధన సమితి

## వైద్య వృత్తి చాలా పవిత్రమైనది

-మొదటిపేజీ తరువాయి

చేయాలన్నారు. రోగులను ఏ సందర్భంలోనైనా ప్రైవేట్ ఆస్పత్రులకు పంపించవద్దని అధికారులకు సూచించారు. ఇంకేదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని అధికారం ఆదేశించారు. తూప్రాన్ ఆసుపత్రిలో 05 డయాలసిస్ యూనిట్స్ నెలకొల్పినట్టు, 80 లక్షల రూపాయల వ్యయంతో నెలకొల్పడం జరిగిందని సిబ్బంది నియామక విషయంలో ముగ్గురు టెక్నీషియన్స్, స్టాఫ్ నర్స్, ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్ తో ప్రతిరోజు 20 మందికి డయాలసిస్ సేవలు అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డి సి హెచ్ ఓ శివ దయాల్, మెడికల్ సూపర్డెంట్ అమర్ సింగ్, నర్సాపూర్, తూప్రాన్, రామాయంపేట ఆసుపత్రి సూపరిండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి శ్రీనివాస్ ని కలిసిన ఎంపీ అరవింద్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల :** కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ ఐఏఎస్ ని శుక్రవారం న్యూఢిల్లీ లోని ఆయన కార్యాలయంలో నిజామాబాద్ ఎంపీ. ధర్మపురి అరవింద్ తో కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలి


శుక్రవారం నాగర్ కర్నూలు జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని అదనపు కలెక్టర్లు దేవ సహాయం, అమరేందర్, ఎంపీడీవో లు, మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ అధికారులు,జిల్లా అధికారులతో ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం, త్రాగునీటిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ దారిద్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని 400 నుండి 500 స్క్వేర్ ఫీట్ లోపు ప్రభుత్వ సూచనలు కనుగుణంగా ఇల్లు నిర్మించు కునేందుకు జిల్లాలో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా జిల్లాలో 861 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని,వారందరినీ ఇల్లు కట్టుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాకుండా చూడాలని,అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా చూడాలని,ఇందిరమ్మ ఇండ్లపై లబ్ధిదారులను అవగాహన కల్పించాలని ఇండ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఎవరైనా ఉన్నట్లయితే ఉన్నతాధికారల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అధికారుల నుంచి జిల్లాలోని ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి అన్ని వివరాలను పూర్తి స్థాయిలో అడిగి తెలుసుకొన్నారు. అదేవిదంగా

జిల్లాలో త్రాగునీటి సరఫరాకు ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వేసవికాలం యాక్షన్ ప్లాన్ ప్రకారం మున్స

యాక్షన్ ప్లాన్ ప్రకారం మున్సిపల్, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, ఎంపీడీవోలు గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు ప్రణాళిక సిద్ధం చేసుకుని ప్రజలకు త్రాగునీరు అందించుటకు సిద్ధంగా ఉండాలని సూచించారు. త్రాగునీరు సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి స్థానికంగా ఉన్న అవకాశాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ద్వారా సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. రానున్న ఒకటి రెండు మాసాలలో వేసవి తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున అందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పైపులైను,లీకేజీ, మరమ్మత్తు వంటి పనులు ఏవైనా ఉంటే వెంటనే చేపట్టాలని అన్నారు. నీటిపారుదల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ నీటి వనరుల ప్రాజెక్టు లలో త్రాగు నీరు సరఫరాకు వీలుగా వాటర్ లెవల్స్ మెయింటైన్ చేయాలని, దీనికి సంబంధించి సమాచారం ఎప్పటికప్పుడు తనకు అందజేయాలని తెలిపారు. మిషన్ భగీరథ నిర్వహణకు సంబంధించి ఏవైనా పనులు చేపట్టాల్సి ఉంటే వెంటనే నివేదిక అందజేయాలని కలెక్టర్ తెలిపారు జిల్లాలో త్రాగునీటి సరఫరా లీకేజీ లను ఎప్పటికప్పుడు అరి కట్టేలా చర్యలు తీసుకోవాలని, నీటి వృధాను నివారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులైన యువతీ, యువకుల కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకం ద్వారా జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు, నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు సమర్పించాలని సూచించారు. రాజీవ్ యువ వికాస పథకానికి క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించి అందరికి తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపల్ కార్యాలయాలు, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాలు, ప్రదేశాలలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలన్నారు.

# జూన్ 2 నుంచి ఇంటర్ క్లాసులు
# క్యాలెండర్ రిలీజ్ చేసిన ఇంటర్ బోర్డు

**హైదరాబాద్ :** తెలంగాణలో 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి జూనియర్ కాలేజీల అకడమిక్ క్యాలెండర్‌ను ఇంటర్ బోర్డు విడుదల చేసింది. వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి పనిదినాలు, తరగతులు, సెలవులు, పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య కొత్త అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేశారు. దీనిప్రకారం.. వచ్చే విద్యాసంవత్సరం మొత్తం 226 పనిదినాలుగా ఇంటర్ బోర్డు నిర్ణయించింది. వేసవి సెలవుల తర్వాత జూన్ 2 నుంచి ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభంకానున్నాయి. 2026 మార్చి 31 తేదీని విద్యాసంవత్సరం చివరి పనిదినంగా నిర్ణయించారు. ఇంటర్ విద్యార్థులకు ఈ ఏడాది సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 5 వరకు దసరా సెలువులు ఇవ్వనున్నారు. దసరా సెలవుల అనంతరం అక్టోబర్ 6న కాలేజీలు పునఃప్రారంభంకానున్నాయి. అదేవిధంగా.. వచ్చే ఏడాది(2026) జనవరి 11 నుంచి 18 వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు.



### మార్చి మొదటి వారంలో ఇంటర్ పరీక్షలు..

జనవరి 19 నుంచి 24 వరకు ప్రీ ఫైనల్ పరీక్షలు, ఫిబ్రవరి మొదటి వారంలో ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు అడకమిక్ క్యాలెండర్‌లో పేర్కొన్నారు. మార్చి మొదటి వారంలో ఇంటర్ వార్షిక పరీక్షలు నిర్వహించనున్నట్లు క్యాలెండర్‌లో పేర్కొన్నారు. ఇక 2026 మే చివరి వారంలో ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొంది.

విద్యార్థులకు నవంబర్ 10 నుంచి 15 వరకు అర్థ సంవత్సరం పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు ప్రకటించింది.

### వేసవి సెలవులు ఎప్పుడంటే?

విద్యాసంవత్సరంలో వేసవి సెలవులు 2026 ఏప్రిల్ 1 నుంచి మే 31 వరకు ఇవ్వనున్నట్లు క్యాలెండర్‌లో ఇంటర్ బోర్డు స్పష్టంచేసింది. వచ్చే ఏడాది జూన్ 1వ తేదీన జూనియర్ కాలేజీలు పునః ప్రారంభమవుతాయని ఇంటర్ బోర్డు ప్రకటించింది.

### ఇంటర్ అకడమిక్ క్యాలెండర్..

ఇంటర్మీడియేట్ తరగతులు ప్రారంభం: 02.06.2025.

దసరా సెలవులు: 28.09.2025 - 05.10.2025.

అర్థ సంవత్సరం పరీక్షలు: 10.11.2025 - 15.11.2025.

సంక్రాంతి సెలవులు: 11.01.2026 - 18.01.2026.

ప్రీ ఫైనల్ పరీక్షలు: 19.01.2026 - 24.01.2026.

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు: 2026, ఫిబ్రవరి మొదటి వారంలో.

ఇంటర్ వార్షిక పరీక్షలు: 2026 మార్చి మొదటి వారంలో

విద్యాసంవత్సరం చివరి పనిదినం: 31.03.2026.

వేసవి సెలవులు: 01.04.2026 - 31.05.2026.

అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు: 2026, మే చివరి వారంలో.

జూనియర్ కాలేజీల పునః ప్రారంభం: 01.06.2026.

## వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి దానం చేసిన వక్ఫ్ భూములపై పెత్తనం తగదు

- ముస్లింల హక్కులను హరించడానికే బిల్లు
- ఆర్డీవోకు ముస్లిం మైనారిటీల వినతి

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 4( ప్రజా జ్యోతి ప్రతినిధి)




వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ముస్లిం మైనారిటీ నాయకుడు, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు హబీబ్ ఉర్ రహ్మాన్ ఆధ్వర్యంలో ముస్లింలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జామా మస్జిద్ నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ముస్లింలకు మద్దతుగా బీఎస్పీ పార్టీ నాయకులు మద్దతు తెలిపి ఆందోళనలో పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నాను ఉద్దేశించి ముస్లిం మైనారిటీ నాయకులు హబీబుర్ రెహమాన్, మహమ్మద్ హబీబ్ ఖాన్, ముస్లిం హక్కుల సాధన సమితి అధ్యక్షుడు మహమ్మద్ నిజాం, వక్ఫ్ కాంప్లెక్స్ కమిటీ కార్యదర్శి పఠాన్ అబ్దుల్లా ఖాన్, జామ మస్జిద్ కమిటీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఖాదర్, ముస్లిం సంఘాల పెద్దలు మహమ్మద్ సాదిక్ పాషా, యాకుబ్ బావజీర్, మహమ్మద్ ఖాజా బాబా, బి.ఎస్.పి నాయకుడు పృధ్వి తదితరులు మాట్లాడుతూ ముస్లింల హక్కులను కాలరాయడానికి కేంద్రంలోని బిజెపి, దాని భాగస్వామ్య పక్షాల ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆరోపించారు. దేవుడి కి అంకితం చేస్తూ ముస్లిం దాతలు ఇచ్చిన భూములు వక్ఫ్ బోర్డు పరిధిలో అనాదిగా ఉన్నాయన్నారు. వక్ఫ్ ఆస్తులపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ముస్లింలపై ద్వేషంతో బడా బాబులకు అంటగట్టడానికి చట్టంలో మార్పులు తీసుకొని వస్తుందన్నారు. ఇప్పటికే ముంబై లాంటి ప్రధాన పట్టణాలలో బడాబాబులు వక్ఫ్ భూములను కబ్జా చేసి ఆకాశ హార్మ్యాలను నిర్మించుకున్నారని ఆరోపించారు. దేశంలో వక్ఫ్ భూముల ను అనేక మంది ముస్లిం యేతరుల కబ్జాలలో ఉన్నాయని వాటిని స్వాధీనం చేసుకోవడానికి ఈ బిల్లు దోహదం చేస్తుందని వారు ఆరోపించారు. అనేకమంది దాతలు అనాదిగా ముస్లింల సంక్షేమం కోసం “వక్ఫ్” అంటే అల్లా మార్గంలో దానం చేయడం జరిగిందన్నారు. పేదల అభ్యున్నతి ముస్లింల సంక్షేమం కోసం ఈ భూములపై వచ్చే ఆదాయాన్ని వినియోగించడమే కాకుండా ఖబ్రస్తాన్, మస్జిద్, మదరసాలు, అనాధ ఆశ్రయాలు, నిరుపేదల విద్యా కోసం, ముస్లింలలోని పేదలు వ్యాపారాలు చేసుకోవడానికి ఇట్టి భూములను వినియోగించుకోవడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. పేదలకు చెందాల్సిన భూములను లాక్కోవడం ద్వారా ముస్లింలను ఆర్థికంగా బలహీనులను చేసి రాజకీయంగా,సామాజికంగా ఎదగకుండా చేయాలన్నదే బిజెపి లక్ష్యమని వారు ఆరోపించారు. బిజెపి కి అనుబంధంగా ఉంటూ ముస్లింలకు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్, దేవే గౌడ, చిరాగ్ పాశ్వాన్ లను వారి పార్టీలను ముస్లిం సమాజం ఎన్నటికీ క్షమించబోతున్నారు. ముస్లింల ఓటుతో గద్దెనెక్కి ముస్లింలను వెన్నుపోటు పొడిచిన బీజేపీ భాగస్వామ్య పార్టీలకు భవిష్యత్తులో బుద్ధి చెబుతామని వారు హెచ్చరించారు. వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకొని అట్టి బిల్లు చట్ట రూపం దాల్చక ముందే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అది దేవుడి సన్నిధిలో సమర్పించిన ఆస్తి అని భవిష్యత్తులో దేవుడు ఇలాంటి దుర్మార్గాలను ఒడిగోడుతున్న వారిని క్షమించబోడని వారన్నారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేసే వరకు ముస్లిం సమాజం పోరాడుతూనే ఉంటుందన్నారు. బిజెపి తీసుకువచ్చిన ఈ బిల్లును దేశంలోని ముస్లిం యేతరులు సైతం వ్యతిరేకిస్తున్నారన్నారు. దీనికి ప్రత్యక్ష నిదర్శనం పార్లమెంట్ లో పెద్దల సభలో చర్చ సందర్భంగా ఎంపీలు రాజ్యసభ సభ్యులు మాట్లాడిన మాటలే నిదర్శనం అన్నారు. బిజెపి భాగస్వామ్య పక్షాలు సైతం ముస్లింల హక్కులకు భంగం వాటిల్లకుండా చట్టంలో ఉండాలని పేర్కొనడం గమనార్హం అన్నారు. మతాలను అడ్డం పెట్టుకొని ముస్లింల హక్కులను కాలరాసే ఇలాంటి చట్టాలు ఎన్నడూ నిలువబోవని ప్రజాస్వామ్య దేశంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా తిరిగి హక్కులను సాధించు కుంటామని వారు ప్రతిన బూనారు. అనంతరం ఆర్డీవోకు వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేస్తూ చట్టం రూపు దాల్చకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందించారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ప్లే కార్డులు చేతబట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ముస్లిం మైనారిటీలు, వక్ఫ్ కాంప్లెక్స్ కమిటీ బాధ్యులు, మస్జిద్ కమిటీల బాధ్యులు, ముస్లిం సంఘాల బాధ్యులు, బహుజన సమాజ్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సహనం కోల్పోయిన మూసాపేట కాంగ్రెస్ లీడర్

- లంజకొడకా తంతానని రెవిన్యూ ఉద్యోగిపై బూతుల తిట్లు....
- ఎమ్మార్వో, ఆర్.ఐ లను రూమ్ లో వేసి కొడతానని హెచ్చరిక.

అడ్డాకుల. ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మూసాపేట మండల అధ్యక్షులు సహనం కోల్పోయాడుతాను ఏమి మాట్లాడుతున్నాడో తెలియని అయోమయంలో రెవెన్యూ అధికారులను నానా బూతులు తిట్టాడు. ఆర్.ఐ, తహసిల్దార్లను రూములోవేసి కొడతానని హెచ్చరించారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా రెవెన్యూ అధికారులను తన ఇష్టం వచ్చినట్లు బూతు మాటలతో తిట్టాడు. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మూసాపేట మండలంలోని నిజాలాపూర్ వాగు నుండి ఇసుకను తరలించుటకు శుక్రవారం తహసిల్దార్ అనుమతులు ఇచ్చారు. అనుమతులకు మించి ఇసుకను తరలించడంతో రెవెన్యూ అధికారి (వి.ఆర్.ఎ) అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉన్న ట్రాక్టర్ యజమానులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడికి వివరించారు. దీంతో సహనం కోల్పోయి రెచ్చిపోయిన కాంగ్రెస్ నాయకుడు నానా బూతులతో లంజా కొడకా. బట్టలూడదీసి ఉరికించి కొడతానని, ఇసుకకు నీకు ఏమి సంబంధం. రా.. తాసిల్దార్ ఆఫీస్ దగ్గరికి నేను వస్తున్నాను, నీవు కూడా రా. రా.. ఆర్.ఐ, తాసిల్దార్, నిన్ను రూమ్ లో వేసి తంతా లంజా కొడకా అంటూ బూతు మాటలతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడాడు. దీనికి సంబంధించిన ఆడియో సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుంది. ఈ విషయం గురించి మూసాపేట తహసిల్దార్ ను ఫోన్ లో వివరణ కోరగా స్పందించలేదు. డ్యూటీలో ఉన్న రెవెన్యూ అధికారుల పై నానా బూతులు తిట్టిన నాయకునిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అడ్డాకుల మండల కేంద్రంలో చలివేంద్రం ప్రారంభం

అడ్డాకుల. ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి)

ప్రగతి స్పిన్నింగ్స్ కంపని మేనేజర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం అడ్డాకుల మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో చలి వేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి సరస్వతి, కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీహరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్, జిల్లా కార్యదర్శి విజయమోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ నాగార్జున రెడ్డి, మాజీ ఎంపీటీసీ శకుంతల, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వేగనాథ్, రాములు, అజిమ్, హన్మంత్, మోహన్, రాములు, బుచ్చన్న, రహీమ్, పౌలు, ప్రగతి స్పిన్నింగ్ మిల్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# పెద్దపులి దాడి యజమానులకు నష్టపరిహారం




నాగర్ కర్నూల్, ఏప్రిల్ 04 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట ప్రాంతంలో రెండు నెలల క్రితం పెద్దపులి దాడిలో మృతిచెందిన పశువుల యజమానులకు అటవీ శాఖ శుక్రవారం నష్టపరిహారం అందజేసింది.బక్క లింగాయపల్లి, దందాలం గ్రామాలకు చెందిన హరి, వెంకట్రామ్ లకు 15,000, రాకేష్‌కు 12,000 చొప్పున చెక్కులను ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సుబూర్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నరేంద్ర,బాలరాజు,జ్యోతి, రజితలు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో పేదోడికి సన్న బియ్యం



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 04:

అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చత్తీస్గఢ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏఐసీసీ కార్యదర్శి ఎస్.ఏ, సంపత్ కుమార్ ఆదేశాల మేరకు అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం పుటాన్ దొడ్డి, ససానులు, గార్లపాడు గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలలో ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందే బోయిన్ వెంకటేష్ యాదవ్ రెవిన్యూ ఇన్స్పెక్టర్లు షంషీర్ శ్రీనివాసులు తో కలిసి కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో ఉగాది పండుగ రోజు సన్న బియ్యం కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించడంతో శుక్రవారం రోజున సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో జయప్రదం చేయడం జరిగింది.

## ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం (ప్రజా జ్యోతి)

చిన్నంబావి మండలం లోని వెలగొండ గ్రామంలో శ్రీరామ నవమి పండగ సందర్భంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి ఓపెన్ టు ఆల్ కబడి టోర్నమెంట్ ఈనెల 06.07 తేదీలలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెలగొండ గ్రామ యువకులు తెలిపారు ఈ టోర్నమెంటుకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణా రావు. టోర్నమెంట్ దాత జూపల్లి అరుణ్ .చిన్నంబావి మండల కాంగ్రెస్ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్. హాజరవున్నారు .మొదటి బహుమతిగా 30 వేలు వేలు రెండో బహుమతిగా 20, వేలు మూడవ బహుమతిగా 15 వేలు నాలుగో బహుమతిగా 10 వేలు ప్రకటించారు నియమ నిబంధనల ప్రకారం టోర్నమెంటు నిర్వహిస్తామని అందుకు షరతులు కూడా వర్తిస్తాయని నిర్వాహకులు తెలిపారు పూర్తి వివరాలకు వెంకటేష్ 9392616982 భాను 9182685279 గార్లకు ఫోన్ ద్వారా సమాచారం సేకరించగలరని తెలియజేశారు.

# వక్ఫ్ స్థలాలను కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు కట్టబెట్టే కుట్ర

- ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లును వెంటనే రద్దు చేయాలి
- వక్ఫ్ బచావో కల్వకుర్తి నియోజకవర్గ సభ్యులు
- ఆర్డీఓకు వినతిపత్రం అందజేత



కల్వకుర్తి ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):

పేద ముస్లింలకు దక్కాల్సిన వక్ఫ్ బోర్డు ఆస్తులను పెట్టుబడిదారుల కట్టబెడేందుకు కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును తెరపైకి తీసుకువచ్చి పార్లమెంట్‌లో ఆమోదింపజేసిందని వెంటనే వక్ఫ్ బిల్లును రద్దు చేయాల ని వక్ఫ్ బచావో కల్వకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్స్ సయ్యద్ మసూద్, షేక్ ఏజాస్, జహీర్,అబ్దుల్ ఖాదర్, మోక్తదర్,లు పేర్కొన్నారు. శుక్రవారం ప్రార్థనల అనంతరం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ తీరును నిరసిస్తూ కల్వకుర్తి పట్టణంలోని జామా మసీదు నుండి వక్ఫ్ బచావో కల్వకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ల ఆధ్వర్యంలో ముస్లిం మత గురువులు, యువకులు మహబూబ్ నగర్ చౌరస్తా వరకు పెద్దఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం యువకులు రోడ్డుపై బైఠాయించి పార్లమెంట్‌లో ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లును కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి ప్రధాని నరేంద్ర మోడీ,కేంద్ర హోంమంత్రి అమిత్ షా,ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, బీహార్ సీఎం నితీష్ కుమార్, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్,ల దిష్టిబొమ్మలను దహనం చేశారు.అనంతరం ఎన్డీఏ ప్రభుత్వం వక్ఫ్ బిల్లును రద్దు చేయాలని కోరుతూ వక్ఫ్ బచావో కల్వకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్లు పట్టణంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ఆర్డీఓ శ్రీనునాయక్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ వక్ఫ్ బిల్లు ఆమోదం పొందడం వల్ల మత స్వేచ్ఛ సమానత్వానికి హామీ ఇచ్చే రాజ్యాంగంలోని 14,25, 26 ఆర్టికల్స్ ఉల్లంఘనతో పాటు మతపరమైన స్వేచ్ఛలో జోక్యం చేసుకోవడం ముస్లింల రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమే అవుతుందని అన్నారు. వక్ఫ్ బిల్లు చట్టరూపం దాల్చినట్లయితే మసీదులు, ఈద్గాలు, దర్గాలు, అషూర్ ఖానాలు, స్మశాన వాటికలు వంటి మతపరమైన ప్రదేశాలతో సహా వక్ఫ్ ఆస్తుల కు తీవ్ర ముప్పు ఏర్పడుతుందని పేర్కొన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వక్ఫ్ బోర్డుల అధికారాన్ని నిర్వీర్యం చేయడంతో వక్ఫ్ ఆస్తులను కబ్జాదారులకు రెగ్యులర్ చేసుకోవడానికి మార్గం సుగమం చేస్తుందని మండిపడ్డారు. వక్ఫ్ బిల్లును ప్రస్తుత ప్రతిపక్ష ఇండియా కూటమినేతలు, ముస్లిం పర్సనల్ లా బోర్డుతో పాటు దేశంలోని వివిధ ముస్లిం సంఘాలు, ప్రజా మేధావి సంఘాలు తీవ్రంగా వ్యతిరేక స్తున్నాయని అన్నారు. పార్లమెంట్‌లో ఆమోద ముద్రపడ్డ వక్ఫ్ బిల్లును కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మత గురువులు వకీల్ మౌలానా, ఓవైజ్ మౌలానా, అమీర్ మౌలానా,లతో పాటు వక్ఫ్ బచావో కల్వకుర్తి కమిటీ సభ్యులు పప్పు, మక్బూల్, విక్కీ, హాజి, ఖాదర్,సోఫీ, సలాం, సోహెల్, ఆరీఫ్, అఖిల్, ఖదీర్, షారూక్ ఖాన్, అబుబాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి స్వేరోస్ డివిజన్ అధ్యక్షుడిగా వట్టేపు కిషోర్



కల్వకుర్తి, ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):

కల్వకుర్తి పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో స్వేరోస్ రాష్ట్ర, జిల్లా నాయకుల ఆధ్వర్యంలో కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన వట్టేపు కిషోర్ ను కల్వకుర్తి డివిజన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా వట్టేపు కిషోర్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో డివిజన్ అధ్యక్షుడిగా నియమిం చిన స్వేరోస్ నాయకులకు ధన్యవాదాలు తెలియజేసు కుంటూ, ఇచ్చిన పదవిని తూచా తప్పకుండా పాటిస్తూ ,మహనీయుల ఆశయాలను కొనసాగిస్తు, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం, పెద విద్యార్థులను అక్షరమే ఆయుధంగా ముందుకు సాగుతూ సమాజంలో ఎదగాలని నిరంతరం శ్రమిస్తున్న ప్రవీణ్ కుమార్ సార్ అడుగుజాడల్లో నడుస్తాని తెలుపడం జరిగింది,ఈ కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర నాయకులు అశ్విన్ కుమార్, రాష్ట్ర నాయకులు దుబ్బ నగేష్, నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల రమేష్, స్వేరస్ సీనియర్ నాయకులు జంగిలి నిరంజన్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శేఖర్, సోషల్ మీడియా ఇంచార్జ్ సంపత్ కుమార్, వంగూరు మండల అధ్యక్షులు దార్ల కనన్న, కల్వకుర్తి పట్టణానికి స్వేరోస్ ఇంచార్జ్ నిరటి మల్లేష్, మబ్బు బాను ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



కల్వకుర్తి, ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):

కల్వకుర్తి మండల పరిధిలోని గుంటూరు గ్రామానికి చెందిన బోడ బీరప్ప అనారోగ్యంతో చనిపోయిన విషయాన్ని కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రావు ద్వారా తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆ కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించి తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని సూర్యప్రకాశరావు చేతుల మీదుగా అందజేశారు. ఆయన మాట్లాడు తూ ఆ కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని భరోసా నిచ్చారు. వారి వెంట టిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగేంద్రం, నాగయ్య, కృష్ణయ్య, బీరప్ప,మల్లేష్, జంగమయ్య, తదితరులు ఉన్నారు.

# చిరకాల గుర్తుండేలా పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

-సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహావిష్కరణ



జడ్చర్ల : ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి)

జడ్చర్ల మండల పరిధిలోని ఆలూరు గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో1991-92 లో ఏడవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు చిరకాలం గుర్తుండేలా ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. సుమారు 33 ఏళ్ల తర్వాత కలుసుకుంటున్న సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ కలయిక చిరకాలం గుర్తుండేలా ఉండాలని పాఠశాలలో తమకంటూ ఒక గుర్తింపు ఉండాలని భావించి శనివారం పాఠశాల ఆవరణ లో మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూర్వపు గురువుల చేత ఆవిష్కరణ చేయించి తమ ప్రత్యేకతను చాటుకున్నారు ఈ సందర్భంగా పూర్వపు గురువులకు విద్యార్థులు సన్మానించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు ఈ సందర్భం గా. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యుగంధర్ మాట్లాడుతూ. పూర్వ విద్యార్థులు పాఠశాల వర్ధనలో సర్వేపల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషమని, సర్వేపల్లి విగ్రహావిష్కరణతోనే పూర్వ విద్యార్థులు పాఠశాల వారికి నేర్పిన క్రమశిక్షణకు అద్దం పడుతుందని పాఠశాల పై వారు చూపిన మమకారాన్ని చూసి ప్రస్తుత విద్యార్థులు స్ఫూర్తి పొందాలని ఆకాంక్షించారు.పూర్వ ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, నారాయణ, మాట్లాడుతూ 33 సంవత్సరాల తరువాత తమను గుర్తించు కొని పిలిచి రేపల్లి రాధాకృష్ణ విగ్రహావిష్కరణ చేయించడం సంతోషంగా వుందని, తమ కృషిని విద్యార్థులు గుర్తించారని, వారికి శుభాభినందనలు తెలిపా రు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత చేయూత నివ్వాలని, డా. సర్వేపల్లి విగ్రహం ఏర్పాటు చేసామని, తమ గురువులను సన్మానించామని, తమ ను చూసి ఇప్పటి విద్యార్థులు మంచి భవిష్యత్తు ను పొందాలని ఆకాంక్షించారు. కార్య క్రమంలో పూర్వ విద్యార్థులు మౌలానా శంకర్ రాజేందర్ వెంకటేష్ నర్సింహులు నాగరాజు ప్రమీల పద్మ నాగమణి తో పాటు 30 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు అహ్మద్ షరీఫ్ అబ్దుల్ అలీమ్ హరిహరనాథ్ సోమ్లు హైమావతి సంధ్య మంజుల నిర్మల రాధిక పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం ఆకట్టుకున్న విద్యార్థుల ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు

పరిగి, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి)

పరిగి మండలంలోని మిట్ట కోడూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ అధ్యక్షతన ఐదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉస్మాన్ అలీ మాట్లాడుతూ విద్యార్థులలో అంతర్గతంగా దాగివున్న సృజనాత్మకత నైపుణ్యాలను వెలికి తీయడానికి ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలియజేశారు. వీడ్కోలు సమావేశాలు విద్యార్థుల మధ్య స్నేహ సంబంధాలు గౌరవము కృతజ్ఞతా భావము, ఒకరినొకరు సహాయం చేసుకునే గుణాలు పెంపొందించ బడతాయని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఆటల పోటీలు , సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ కృష్ణయ్య , ఎన్ నర్సింలు, రాజు, కవిత మేడం , శిక్షణ ఫౌండేషన్ మెంటర్ హనుమంతు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ సర్వ సాధారణం రాంచంద్రరావుకు ఘన సన్మానం..

నర్వ ఏప్రిల్ 04 ప్రజా జ్యోతి :

ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణమని,శేష జీవితం ఆనందంగా గడపాలని డి ఆర్ డి ఓ మొగులప్ప అన్నారు. శుక్రవారం నర్వ ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న సూపరింటెండెంట్ రామచంద్ర రావు పదవీ విరమణ సన్మాన సభను ఎంపిడిఓ టి శ్రీనివాసులు అధ్య క్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 సవంత్సరాల విధినిర్వహణలో అంకితభావంతో పని చేసి నర్వ మండల పరిషత్ కార్యాలయంలో పదవీ విరమణ చెయ్యడం గొప్ప విషయ మన్నారు. ఉద్యోగులు పని చేస్తున్న సమయంలో చేసిన సేవలే గుర్తింపుని ఇస్తాయన్నారు. రామచంద్ర రావు తన సర్వీసులో నర్వ మండలానికి, ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి అన్నారు. అనంతరం పదవి విరమణ పొందిన రామచంద్రరావు దంపతులను కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కార్యదర్శులు శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ సీఈవో జ్యోతి, తాసిల్దార్ మల్లారెడ్డి,మక్తల్ ఎంపీడీవో రమేష్




కుమార్, మరికల్ ఎంపీడీవో కొండన్న, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది ఎంపిఓ రాఘవేందర్, జూని యర్ అసిస్టెంట్ బాలాజీ గౌడ్, టైపిస్ట్ శివరంజని, పంచాయతీ కార్య దర్శులు రాజబాబు,శాంసుందర్ రెడ్డి,గిడియన్,బాలస్వామీ రమేష్, రాజు, బట్టుమూర్తి, కవిత, అటెండర్లు ఖాజా మియా, పార్వతమ్మ, విజయ్, దుర్గమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ చిక్కుడు అనురాధకు ఆహ్వాన పత్రం అందజేత

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈ నెల ఆరవ తేదీన శ్రీరామనవమి సందర్భంగా సీతా రాముల కళ్యాణం మహోత్సవానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ సతీమణి సిబిఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చిక్కుడు అనురాధ కు అంజనీ మాత సేవా సమితి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కళ్యాణ మహోత్సవానికి రావాల్సిందిగా డాక్టర్ అనురాధకు ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండికారి బాలాజీ మాట్లాడుతూ శ్రీరామనవమి సందర్భంగా శ్రీ అంజనేయ స్వామి దేవాలయాన్ని అంగరంగ వైభవంగా ముస్తాబు చేసినట్లు ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా సీతారాముల కళ్యాణం మహోత్సవానికి భక్తులు అచ్చంపేట కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో చేరుకోవాలని ఆయన భక్తులకు పిలుపునిచ్చారు. శ్రీరామనవమి సందర్భంగా భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు చోటు చేసుకోకుండా కమిటీ సమక్షంలో ఏర్పాట్లను పూర్తి చేశామని బాలాజీ వివరించారు. ఆహ్వాన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామ



నాథం కౌన్సిలర్ గౌరీ శంకర్ ,అంజనీ మాత సేవా సమితి అధ్యక్షురాలు శ్రీమతి సునీత భాయ్, ప్రధాన కార్యదర్శి దాశపర్తి శకుంతల కోశాధికారి ఓబులశెట్టి హేమలత ఉపాధ్యాయులు కృష్ణవేణి, భూపాణి చంద్రకళ, కార్యదర్శులు మండికారి లక్ష్మీబాయి, సంగీత భాయ్, సంధ్యా భాయ్, వరలక్ష్మి , అశ్విని, దుర్గాబాయి, గంగా బాయ్, గోరక్ష ప్రముఖ్ రంగినేని రవీందర్, బీసం ఆంజనేయులు, నీల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కల్గి ఉండాలి జిల్లా జడ్జి డి.రాజేష్ బాబు



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 04 ప్రజా జ్యోతి

చట్టాల పై ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండాలని జిల్లా జడ్జి డి. రాజేష్ బాబు అన్నారు.జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ మరియు ఐసిఎఫ్ఏఐలా స్కూల్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ కేంద్రంలోని ఉయ్యాలవాడ మెడికల్ కళాశాలలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ డి. రాజేష్ బాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి రాజేష్ బాబు మాట్లాడుతూ ఈరోజుల్లో సమాజం లో భవిష్యత్తు డాక్టర్లు సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారన్నారు. మెడికల్ ఎథిక్స్ మరియులా పై న్యాయపరమైన అవగాహన మరియు మెడికల్ లీగల్ సమస్యల యొక్క ప్రాముఖ్యత పై ముఖ్యంగా నేర పరిశోధనలో మెడికల్ సర్టిఫికెట్ల పాత్ర, సమాజంలో డాక్టర్ల పాత్ర ముఖ్యమైనదని, రాజ్యాంగం లోని ఆర్టికల్ 21 ప్రకారం ఆరోగ్య సంరక్షణ హక్కులను చెప్పేటప్పుడు చట్టం నైతికత మరియు వృత్తిపర బాధ్యతలు చట్టపరా అంశాలను ముఖ్య మైనవన్నారు. అనంతరం శ్రీమతి సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగర్ కర్నూల్ జి.సబిత మాట్లాడుతూ పోస్టుమార్టం



నివేదికను వైద్య సంస్థల్లో ర్యాగింగ్ పరిణామాలకు సంబంధించిన చట్టపరమైన అంశాలను వివరిస్తూ లీగల్ ఎయిడ్ సభ్యులు చేసిన మాక్ ట్రయల్ సమాచార సమ్మతి మరియు కోర్టు విధానాలకు కట్టుబడి ఉండడంపై దృష్టి సారించి రోగి రికార్డుల నిపుణుల సాక్షాలు మరియు చట్టపరమైన వాదనలను కలుపుతూ వైద్య పరమైన నిర్లక్ష్యం, వినియోగ దారుల రక్షణ చట్టం బిఎన్ఎస్ నిబంధనలు మరియు ల్యాండ్ మార్క్ తీర్పులతో సహా వైద్య నిపుణులకు సంబంధించిన చట్టాలపై కె.ఐశ్వర్య రెడ్డి వివరణాత్మక పి పి టి పై సమర్పించారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి రమాదేవి మాట్లాడుతూ లెక్చరర్లు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మంచి డాక్టర్లుగా ఉన్నత స్థాయిలో స్థిరపడి ప్రజలకు సేవ అందించాలన్నారు. కార్య క్రమంలో హైదరా బాద్కు చెందిన లా స్కూల్ ప్రొఫెసర్ ఎస్వీ దామోదర్ రెడ్డి,అసిస్టెంట్ ప్రొఫెసర్ కల్నల్లా కళాశాల విద్యార్థిని విద్యార్థులు,బార్ అధ్యక్షులు రవికాంత్ రావు, సునీల్ ప్రేమ్ కుమార్ నెంబర్ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, న్యాయవాదులు, మెడికల్ కళాశాల అధ్యాపక అధ్యాపకునిలు, మెడికల్ విద్యార్థులు,పాత్రికేయులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు.



వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం (ప్రజా జ్యోతి)

చిన్నంబావి మండలంలోని దగడపల్లి గ్రామంలో అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి మంత్రి జూపల్లి కృష్ణారావు మంచి మనసుతో ఆదుకొని నేను న్నాను అని భరోసానిస్తూ సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయడం జరిగింది. అనారోగ్యా లతో బాధపడుతున్న కుటుంబ సభ్యులు పానుగంటి సత్యం కు .భాస్కర్ గౌడ్కు .కొమ్మ దేవయ్య లకు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బక్కి శ్రీనివాసులు .వెంకటేష్. కురుమయ్య .శ్రీనివాసు లు. పరమేశ్వరరావు .బాలపీర్ .లు అందజే శారు ఈ కార్యక్రమం లో రాజు .బుచ్చన్న. సత్యనారాయణ .పురేందర్. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# అంతారంలో సన్న బియ్యం కోసం బారులు తీరిన లబ్ధిదారులు

-ప్రతి ఒక్కరికి సకాలంలో బియ్యం సరఫరా చేస్తాం

-రేషన్ డీలర్ ప్రకాశం



తాండూర్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి :-

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందించిన సన్నబియ్యం కోసం చౌక ధరల దుకాణాల వద్ద లబ్ధిదారులు బారులు తీరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులతో పాటు కుటుంబంలోని ఒక్కొక్కరికి ఆరు కిలోల ఉచిత సన్న బియ్యం పథకాన్ని ప్రారంభి చడంతో పలు కుటుంబాలలో సంతోషం వెల్లువెరిసింది. తాజాగా శుక్రవారం రోజు తాండూర్ మండలం అంతారం గ్రామంలోని చౌక ధరల దుకాణం వద్ద రేషన్ డీలర్ ప్రకాశం బియ్యం కోసం వచ్చిన లబ్ధిదారులకు నీడను ఏర్పాటు చేసే విధంగా టెంటు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రేషన్ డీలర్ మాట్లాడుతూ రేషన్ కార్డులు ఉన్న అందరికీ కూడ సకాలంలో సన్న బియ్యం పంపిణీ చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారుల ను ప్రశ్నించగా గతంలో రేషన్ దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం ఇవ్వడడంతో తినడానికి కూడా ఎంతో ఇబ్బందికరంగా ఉండేదని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వమే సన్న బియ్యం సరఫరా చేయడంతో మేం సంతోషంగా తినే అవకాశం కలిగించిందని చెప్పారు.

# ఎమ్మెల్యే ని కలిసిన మైనార్టీ సోదరులు

జహీరాబాద్, ఏప్రిల్ 04( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంగం మండల తుమ్మన్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్యరావు తో మైనారిటీ సోదరులు కలవడం జరిగింది. తుమ్మన్ పల్లి గ్రామంలో మైనారిటీ ఎన్నో సమస్యలు ఉన్నాయని గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే ని కోరారు ఇట్టి కార్యక్రమంలో జావీద్ సలీం హుస్సేన్ మల్ రెడ్డి నిజాం మౌలానా ఖదీర్ హుసాన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం



మోమిన్ పెట్ ఏప్రిల్ 4(ప్రజా జ్యోతి )

తెలంగాణ రాష్ట్ర శాసన సభపతి వికారాబాద్ శాసన సభ్యులు ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు ఈరోజు చిట్టెంపల్లి గ్రామం లో ఈ రోజు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమన్ని ప్రారంభించిన మొమిన్ పేట్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్ అన్న ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవీందర్ రామ్ ఎస్.టి సెల్ అధ్యక్షులు రాజు నాయక్ సర్దార్ రాజెందర్ పాండు శ్రీను కరితిక్ రవి లక్ష్మన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం



మోమిన్ పెట్ ఏప్రిల్ 4(ప్రజా జ్యోతి )

తెలంగాణ రాష్ట్ర శాసన సభపతి వికారాబాద్ శాసన సభ్యులు ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు ఈరోజు సైలాపూర్ గ్రామం లో ఈ రోజు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమన్ని ప్రారంభించిన గ్రామ పెద్దలు గ్రామం మహిళలు ఎంతో సంతోష వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తున్నారనిగ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుచెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో రేషన్ కార్డ్ కలిగియున్న లబ్ధిదారులుతో కలిసి ఈ కార్యక్రమం జరిపారు కొత్తగా అప్లై చేసుకున్న కొత్త రేషన్ కార్డులు అతి తొందరలో వస్తాయని గ్రామ కాంగ్రెస్ నాయకులు చెప్పడం జరిగింది డీలర్ మరంగపల్లి వెంకటయ్య గ్రామ పెద్దలు రేషన్ ఉన్న ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని డీలర్ వెంకటయ్య చెప్పడం జరిగిందికార్యక్రమంలోతదితరులు పాల్గొనడం జరిగింది

## తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం సంతోషకరం”

నవాబుపేట్ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)



నవాబు పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మీనపల్లి శివప్రసాద్ సీఎం రేవంత్ రెడ్డి ఉగాది పండుగ (కొత్త సంవత్సరం) పురస్కరించుకొని ప్రతిష్టాత్మకంగా పేదల కోసం ప్రారంబించిన సన్న బియ్యం పంపిణీ పథకం హర్షనీయమని అన్నారు ఈ రోజు నవాబు పేట్ మండలములోని ఎత్రాజ్ పల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండల ఉపాధ్యక్షులు మీనపల్లి శివప్రసాద్ ప్రారంభిస్తూ! సంతోషం హర్షం వ్యక్తం చేశారు ఉగాది నుంచి ప్రతి రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఈ మేరకు మండలం గ్రామాల్లోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యాన్ని ఆహార భద్రత కార్డుదారులకు పంపిణీ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా తల్లులు గ్రామస్తులు రేషన్ డీలర్ సుక్కమొల్ల గోపాల్ రెడ్డి దర్శన్ బుచ్చయ్య గోపాల్ నర్సింలు పర్మ రెడ్డి అనసూయ భారతమ్మ

# లగ చర్ల రైతులకు నష్టపరిహారం అందించిన కలెక్టర్

**- రూ 6.20 కోట్ల రూపాయల చెక్కులు విడుదల**

**- ఇంటి స్థలంతో పాటు ఒక్కరికి ఉద్యోగం**

**- జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్**



తాండూర్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి :-

వికారాబాద్ జిల్లా తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో లగచర్ల పరిసర గ్రామాలకు చెందిన రైతులతో స్థానిక సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిక్ జైన్ చేతుల మీదుగా భూములు కోల్పోయిన పట్టా దారులు (రైతులకు) జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్‌ల సమక్షంలో నష్ట పరిహారం కింద చెక్కులను అందజేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న పారిశ్రామిక పార్కులో భాగంగా భూములను అప్పగించిన రైతులకు ఓకే దఫాలో నష్టపరిహార చెక్కులను అందజేయడం జరిగిందని చెప్పారు. భూములు కోల్పోయిన రైతులందరికీ కూడ ఎకరాకు 150 గజాల చొప్పున ఇంటి స్థలం, అర్హత ఉన్న రైతుల కుటుంబ సభ్యులలో ఇంటికి ఒక ఉద్యోగం, ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వనున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. అదేవిదంగా ఎకరంలోపు ఎంత తక్కువ భూమి ఉన్న కూడ అట్టి రైతు కుటుంబానికి 75 గజాల ఇంటి స్థలం కేటాయిం చడం జరుగుతుందని తెలిపారు. దుద్యాల మండలం, హకీంపేట, లగచర్లలో 25 మంది రైతులు స్వతంత్రంగా 31.08 ఎకరాల భూమిని బహుళార్ధసాధక పారిశ్రామిక పార్క్ కు తమ భూములను కేటాయించేందుకు సమ్మతి తెలిపినట్లు గుర్తు చేశారు. పారిశ్రామిక పార్కుకు భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహారం కింద మొత్తం రూ 6.20 కోట్ల రూపాయల నిధులు ప్రభుత్వం ద్వారా విడుదల చేసినట్లు చెప్పారు. ఇందులో భాగంగానే భూములు కోల్పోయిన రైతులందరికీ కూడా చెక్కులను అందజేయడం జరిగిందని చెప్పారు. ఇట్టి సమావేశంలో స్థానిక తహశీల్దార్ కిషన్, రెవెన్యూ శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను వసూలులో పరిగి రాష్ట్రస్థాయిలో 27వ స్థానం, జిల్లా స్థాయిలో రెండవ స్థానం

**- సిడియంఏ ద్వారా ఉత్తమ పురపాలక సంఘంగా ప్రశంస పత్రం అందుకున్న కమీషనర్ వెంకటయ్య**




పరిగి, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి)

వికారాబాద్ జిల్లా పరిగి పురపాలక సంఘం 2024 - 2025 సంవత్సరముగాను ఇంటి పన్ను వసూలు చేయడంలో రాష్ట్రస్థాయిలో 27వ స్థానం, జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో ఉన్నందున సిడియంఏ ద్వారా పరిగి ఉత్తమ పురపాలక సంఘంగా ప్రశంస పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య అందుకున్నారు. అనంతరం పురపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన 2024 -25 సంవత్సరంగాను ఇంటి పన్ను వసూల్లో అధికారులు సిబ్బంది ప్రజల సహకారలతో రాష్ట్రస్థాయిలో 27వ స్థానం, జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో ఇంటి పన్ను వసూళ్లు చేపట్టినందుకు అందరికీ అభినందనలు తెలిపారు. అదేవిధంగా 2025 - 26వ సంవత్సరం గాను ప్రస్తుత సంవత్సరం ఏప్రిల్ మాసంలో ఇంటి పన్ను చెల్లించిన ప్రతి ఒక్కరికి ఐదు శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలందరూ ఈ చదవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో పురపాలక మేనేజర్ నరేష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ దశరథం, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ సంపత్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు, వార్డ్ ఆఫీసర్స్ నూతన పంచాయతీ అధికారులు బిల్ కలెక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు నాణ్యమైన భోజనంతో కడుపునింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



యాలాల్ ఏప్రిల్ 4 ప్రజాజ్యోతి

వికారాబాద్ జిల్లా యాలాల మండలం గిర్జాపూర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలోని ఎక్కడలేని విధంగా పేద ప్రజలకు సన్న బియ్యంతో అన్నం పెట్టేందుకు చేపట్టినక కార్యక్రమం అన్నారు సన్న ఒడ్లు పండించే రైతులకు బోనస్ ఇచ్చి ప్రోత్సహించిన ప్రభుత్వం కాంగ్రెస్సేనని అన్నారు అదేవిధంగా రుణమాఫీ రైతు భరోసా వంటి కార్యక్రమాలు చేపట్టి రైతులను ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు రాబోయే రోజుల్లో మరెన్నో కార్యక్రమాలు తీసుకొని రైతులు మరియు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో గిర్జాపూర్ గ్రామానికి చెందిన నాయకులు హనుమంత రెడ్డి జనార్దన్ రెడ్డి బోనస్ రాములు రామచంద్రయ్య గౌడ్ పి లక్ష్మయ్య వెంకట్ రెడ్డి బి వెంకట్ ఎం సురేష్ ఆర్ అనంతయ్య ఎం బాజరప్ప వి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే సారు సిసి రోడ్ ఏసి ప్రజల సమస్యను పరిష్కరించండి జుంటుపల్లి గ్రామస్తుల విజ్ఞప్తి

యాలాల్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి

వికారాబాద్ జిల్లా యాలాల మండలం జుంటిపల్లి గ్రామంలో సిసి రోడ్లు సక్రమంగా లేకపోవడం వలన రోడ్లపైనే వర్షపు నీళ్ళు నిలిచి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని అదే గ్రామానికి చెందిన లక్ష్మప్ప మరియు గ్రామస్తులు తెలిపారు కొంతవరకు సిసి రోడ్ వేసి వదిలి వేయడం వలన మా ఇంట్లో ముందు నీళ్లు నిలిచి చెరువుల్లాగా తలపిస్తున్నాయని రాత్రివేళ బయటికి వెళ్లాలంటే భయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు ఇక్కడ రివల్సినా రోడ్డును కొందరు నాయకులు మరొకచోటికి తరలించి వారి ఇష్టం వచ్చినట్లుగా వేస్తున్నారని కాంగ్రెస్ నాయకులపై ఆరోపణలు చేశారు అనేకసార్సిస్ రోడ్డు విషయమై అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని అన్నారు

# తలసేమియా చిన్నారికి బ్లడ్ డొనేషన్ చేసిన యువశక్తి ఫౌండేషన్

- చిన్నారి స్వాతి కి అండగా ఉంటాము అన్న ఫౌండేషన్ ఫౌండర్ కాగితాల మధు
- మానవత్వంతో రక్తదానం చేసిన కానిస్టేబుల్ గోవర్ధన్

**కుల్కచర్ల మండలం ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి**

ప్రాణాపాయ స్థితిలో తలసేమియాతో బాధపడుతున్న చిన్నారికి రక్తదానం చేశామని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు తెలిపారు. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలానికి చెందిన స్వాతి తలసేమియాతో బాధపడుతూ పాలమూరు జిల్లా ఏరియా హాస్పిటల్ లో అడ్మిట్ అవ్వడం జరిగింది. రక్తహీనత కారణంగా బ్లడ్ తక్కువగా ఉంది. వెంటనే పాజిటివ్ బ్లడ్ ఎక్కించాలి లేకపోతే పాప ప్రాణాలకు ప్రమాదం అని డాక్టర్స్ చెప్పడంతో బ్లడ్ కోసం అన్ని బ్లడ్ బ్యాంకులలో ఎంత వెతికిన లేకపోవడంతో కుటుంబ సభ్యులు స్థానికుల సమాచారం మేరకు కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్‌ని ఆశ్రయించడంతో స్పందించిన యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు వెంటనే పాలమూరు జిల్లా జడ్చర్ల కేంద్రానికి చెందిన ఫౌండేషన్ మెంబెర్ కాచిగూడ రైల్వే స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ గోవర్ధన్ కు తెలుపగా 2 నిమిషాల్లో మానవత్వ హృదయంతోస్పందించి జడ్చర్ల నుంచి వచ్చి నిండు గర్భిణీకి రక్త దానం చేశారు. ఆరోగ్యావంతమైన యువతీ, యువకులు మీ యొక్క బ్లడ్ గ్రూప్స్




తెలుసుకొని సాటి మనిషి ఆపదలో ఉన్నప్పుడు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అధ్యక్షులు కాగితాల మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, ఫౌండేషన్ మెంబెర్స్ గోవర్ధన్,శిరీష కుటుంబ సభ్యులు , ల్యాబ్ టెక్నీసియన్స్ పాల్గొన్నారు

# నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకం

- ఒక్కొక్కరికి ఆరు కిలోల బియ్యం ఉచితం
- 10 లక్షల కొత్త రేషన్ కార్డులు జారి
- మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి

**బషీరాబాద్ ఏప్రిల్ 04 ప్రజా జ్యోతి**

నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం చరిత్రా ఆత్మకం అని మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి అన్నారు. బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో శుక్రవారం రోజు డీలర్ అనంతమ్మ, డీలర్ ఉషారాణి, రేషన్ షాప్ దుకాణంలో సన్న బియ్యాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి మాట్లాడుతూ పేదలకు సన్న బియ్యం పంపిణీ ఏ రాష్ట్రంలో చేయని మన తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి ఆఘనత దక్కుతుందని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని అర్హులైన ప్రతి పేదవారికి సన్న బియ్యం సరఫరా చేస్తామన్నారు. ప్రజా పాలనలో 6 గ్యారంటీలో స్కీములో ప్రతి ఒక్కటి



సూచ తప్పకుండా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతిగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఈ సందర్భంలో డీలర్ అనంతమ్మ గ్రామ పెద్దలకు శాల్వాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుధా వెంకటరెడ్డి, రాములు, డాక్టర్ ఆర్ఎంపి చంద్రశేఖర్, సంగారెడ్డి, శంకర్ సౌకర్, జూనియర్ అసిస్టెంట్ బిచ్చప్ప ,అనంతప్ప, రాజన్న నర్సింలు, అనంతప్ప, పోషప్ప, లక్ష్మయ్య ,రాములు, ఎల్లప్ప, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విద్యార్థులకు నాణ్యమైన భోజన అందించాలి



- పరిసరాల పరిశుభ్రతలో నిర్లక్ష్యం చేయొద్దు
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**తాండూర్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి :-**

తాండూర్ పట్టణ శివారులోని ఎస్సీ,బీసీ వసతి గృహాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అకస్మిక తనిఖీ చేశారు. శుక్రవారం రోజు తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన కలెక్టర్ ప్రతీక్ జైన్ హైదరాబాద్ రోడ్డు మార్గంలోని బీసీ, ఎస్సీ వసతి గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ విద్యార్థుల సమస్యలపై ఆరా తీశారు. ప్రభుత్వం నిర్దేశించిన



విధంగా విద్యార్థులకు రోజు మెనూ ప్రకారం భోజనం అందజేయాలని హాస్టల్ వార్డెన్ శ్రీశైలంకు సూచించారు. అదేవిధంగా వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలాగున చూడాలన్నారు. టాయిలెట్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. వసతి గృహాల్లో ఏవైనా మరమ్మత్తులు ఉంటే తక్షణమే చేయించుకోవాలని సూచించారు. వంట గది, వంట సామాగ్రి నిల్వ గదిని, టాయిలెట్లను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు కావలసిన కనీస అవసరాలపై ఆరాతీశారు. ఇంటర్ విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం నాటికి క్రీడా సామాగ్రిని సమకూరుస్తానని హామీ ఇచ్చారు.ఇట్టి తనిఖీలలో తాండూర్ తహశీల్దార్ తార సింగ్, ఎంపీడీఓ విశ్వ ప్రసాద్, ఎంపిఓ సుశీల్ కుమార్,బీసీ వసతి గృహం అధికారి శ్రీశైలం లు ఉన్నారు.

# నవాబుపేట మండలం ఆర్కతల గ్రామంలో ప్రతి పేదవారికి నాణ్యమైన సన్నబియ్యాన్ని అందించడం జరిగింది



**నవాబుపేట్ ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి)**

నవాబ్ పేట్ మండలం ఆర్కతలలో గ్రామం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన చౌక ధరల దుకాణంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తలారి శేఖర్ మాజీ సర్పంచ్ వాడే రాములు ఈ సందర్భంగా తలారి శేఖర్ మాట్లాడుతూప్రజా పంపిణీ పథకంలో భాగంగా చౌక ధరల దుకాణాల ద్వారా అర్హులైన మరియు కొత్త రేషన్ కార్డు ప్రతి పేద కుటుంబానికి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పులమద్ది రాములు కావాలి మానయ్య బేగరి రత్నయ్య డీలర్ అంబామ్మ తలారి శ్రీకాంత్ ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజాప్రతితులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకపోతే సీజ్ చేస్తాం

**-తాండూర్ పట్టణ సిఐ సంతోష్ కుమార్**



**తాండూర్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి :-**

వాహనదారులు ప్రతి వాహానికి రవాణా శాఖ జారీ చేసిన రిజిస్ట్రేషన్ నంబర్లను కల్గిన నంబర్ ప్లేట్ తప్పనిసరిగా వాహనానికి అమర్చుకోవాలని తాండూరు పట్టణ సిఐ సంతోష్ కుమార్ సూచించారు. శుక్రవారం రోజు జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, ఐపీఎస్, తాండూర్ డీస్పీ బాల కృష్ణ రెడ్డి ఆదేశాల మేరకు తాండూర్ పట్టణంలోనీ ఇందిర చౌక్ వద్ద నెంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలను స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ద్వారా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనాల తనిఖీలో భాగంగా సరైన నెంబర్ ప్లేట్ లేని సుమారు(50) ద్విచక్ర వాహనాలకు మోటార్ వెహికిల్స్ చట్టం ప్రకారం జరిమానా విధించి వాహన యజమానుల ద్వారా కొత్త నెంబర్ ప్లేట్ వేయించడం జరిగిందని చెప్పారు. ప్రస్తుతం నంబర్ ప్లేట్లు అమర్చిన వాహనాలకు మరోసారి నంబర్ ప్లేట్లు లేకపోతే వాహనాలను సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇది తనిఖీలలో పలువురు పోలీసులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండలంలో పలు గ్రామాలలో రేషన్ సన్న బియ్యం పంపిణీ




**బషీరాబాద్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలంలో బషీరాబాద్ మండల కేంద్రంలో ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యాన్ని డీలర్ సునీల్ ప్రసాద్, రజాక్ రేషన్ షాప్ లో తాసిల్దార్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్ నవల్గా గ్రామంలో డీలర్ నగేష్ రేషన్ షాపులో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నర్సింహులు గౌడ్, గోట్టిగా కాలాన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, మండల కురువ సంఘం ఉపాధ్యక్షుడు మాణిక్ రావు, నీళ్ల పల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు, మర్పల్లి గ్రామంలో డైరెక్టర్ నరేష్ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఉచిత సన్న బియ్యాన్ని లబ్ధిదారులైన నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పవన్ ఠాకూర్ ,సిద్దు, సాబన్న, సాయిలు గౌడ్, రాము నాయక్, నీలపల్లి సుధాకర్ రెడ్డి, గొట్టిగ కాలాన్ విశ్వనాథ్ రెడ్డి, కొత్తూరు మల్లప్ప, వెంకటప్ప సురేష్ గోపాల్ జి రామ్ రెడ్డి , నవల్గా గ్రామం వెంకటేష్ ,రాజు, లాలప్ప లక్ష్మయ్య గౌడ్ కిష్టప్ప శేఖర్ గోపాల్ నాగేష్ రేషన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ పండు పేదలకు వరం

**– శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



**మోమిన్ పెట్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి**

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన నివాసంలో నివాసంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎన్కేపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మొగులయ్య అనారోగ్యముతో మరణించడం జరిగింది ఆయన కుమారునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు ఈ సందర్భంగా కొన్ని రోజులుగా అనారోగ్య ముతో చికిత్స పొందుతున్న మరణించాడు వారి యొక్క కుమారుడు బాబుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఇవ్వడం జరిగిందిపేదలకు వరం లాంటిదని అన్నారు వికారాబాద్ నియోజకవర్గంలో పరిధిలో ప్రజల కు సీఎం రిలీఫ్ ఫండ్ అందేలా చూస్తున్నట్లు వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బియ్యం పంపిణీ పారదర్శకంగా చేపట్టాలి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి):**




జిల్లాలో సన్న బియ్యం పంపిణీ పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం పై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంత కుమారి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసర ఫరాల అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు సలహాలను అందజేశారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తంకుమార్ రెడ్డి అధికారులకు సూచించారు. సన్న బియ్యం రవాణకు సంబంధించి కావలసిన అద్దె వాహనాలను సిద్ధం చేసు కోవాలని మంత్రి అధికారులకు సూచించారు. ప్రజా పాలనలో రేషన్ కార్డులకై వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సాధ్యమైనంత తొందరలో పరిష్కరించాలని ఆయన తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం అందేలా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. అనంతరం అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా సన్నబియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావునివ్వకుండా సన్న బియ్యాన్ని పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గోదాముల్లో బియ్యం కొరత లేకుండా ఎప్పటికప్పుడు నిల్వలను గమనిస్తూ, చౌక ధరల దుకాణాలకు సమయానుకూలంగా సన్న బియ్యం సరఫరా అయ్యేలా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో రేషన్ షాప్‌ని సందర్శించిన బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు కరణం ప్రహ్లాద్ రావు

**కుల్కచర్ల మండలం ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి**



ఈ సందర్భంగా ప్రహ్లాద్ రావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఇచ్చే సన్న బియ్యంలో కేంద్ర ప్రభుత్వం 5 కేజీలు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం కేవలం 1 కేజీ మాత్రమే ఇస్తుందని సొమ్ము కేంద్రానిది అయితే సోకు రాష్ట్రానిదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకు వెళ్లాలని బిజెపి కార్యకర్తలకు ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ అడ్వైజరి కమిటీ మెంబర్ ఘనపురం వెంకటయ్య మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకటరామిరెడ్డి దిశా కమిటీ చైర్మన్ జానకిరామ్ మండల ప్రధాన కార్యదర్శి హనుమంతు ఎస్టి మోర్చా ప్రెసిడెంట్ మహేష్ రాజశేఖర్ పాండు ఆంజనేయులు లాలు పంతుల శివ హరికృష్ణ దస్తయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనకడుగు వేయడం లేదని దేవనూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు పెద్దపులి కాశీం అన్నారు

**యాలాల్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి**



యాలాల మండలం దేవనూరు గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వస్తుందని అన్నారు ప్రతిపక్ష పార్టీలు మాత్రం విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం ఎంతో గర్వకారమన్నారు ఇప్పటివరకు 50 రూపాయ లు పెట్టి మార్కెట్లో సన్న బియ్యం కొనలేని ప్రజలు నేటి నుంచి సన్న బియ్యం అన్నం తినే అవకాశం కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు ఎంతభారమైన ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందని అన్నారు ప్రతిపక్షాల మాటలను పట్టించుకోవద్దని అన్నారు పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తుందని ఆయన అన్నారు ఇప్పటివరకు సన్న బియ్యం అన్నం తినను వారికి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం ఆ సౌభాగ్యం లభించిందని ఇది దేశంలోనే ఆదర్శవంతమైన పథకమని కొనియాడారు ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రవి ఎం కాసిం మోనాచారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## లచ్చా నాయక్ తండ లోవిద్యార్థులకు ఘననీయమైన అభివృద్ధిని కల్పించారు

**– ఎంపీడీవో విజయలక్ష్మి**

**మోమిన్ పెట్ ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి)**



చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు గణనీయమైన అభివృద్ధిని కల్పించారని ఎంపీడీవో విజయలక్ష్మి పేర్కొన్నారు శుక్రవారం మోమిన్ పెట్ మండల పరిధిలోని లచ్చా నాయక్ తండలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో హెల్త్ ఎడ్జ్ సమన్వయంతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కాంపౌండ్ వాల్ అన్నం వండి పెట్టటానికి కిచెన్ షెడ్డు భవనానికి చిన్న మరమతలను చేయడంతో సహా గణనీయమైన అభివృద్ధి చేశారన్నారు అదనంగా వారు విద్యార్థులకు బోర్వెల్ బెంచీలు ఇతర అవసరమైన సౌకర్యాలను అందించారన్నారు విద్యార్థులకు వాడుకునేందుకు స్కూల్ బ్యాగులు వాటర్ బాటిల్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ మల్లేశం హెచ్ ఎం జ్యోతి ఉపాధ్యాయులు హెల్త్ ఎడ్జ్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# డాక్టరేట్ పట్టా పొందిన బాబా అర్చనకు ఘన సన్మానం

**- విద్య, కళా రంగంలో ఉన్నత స్థాయి సేవలను గుర్తించి డాక్టరేట్ పట్టా ప్రధానం**

పరిగి, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి)



పరిగి పట్టణ ప్రసిద్ధ డాక్టర్ బాబా రాఘవేంద్రరావు కోడలు బాబా శ్రీనివాసరావు భార్య బాబా అర్చన ను విద్య, కళా రంగంలో ఉన్నత స్థాయి సేవలను గుర్తించి డాక్టరేట్ పట్టా ప్రధానం తోపాటు లైఫ్ టైం మెంబర్షిప్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ పదవి పొందిన సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యంఈఒ యం గోపాల్, హరిచందర్, పరిగి తహిసిల్దార్ ఆనంద్ రావు, డియస్పి శ్రీనివాస్, జూనియర్ సివిల్ జడ్జి నాగులశిల్ప, మున్సిపల్ కమీషనర్ వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలి,ముఖ్య అతిథిలుగా పాల్గొని బాబా అర్చన ఘనంగా సన్మానించారు. పరిగి కి చెందిన కిండర్ లా తోపాటు పాదం డ్యాన్స్ అకాడమీ స్కూల్ అధినేత నాట్య గురువు బాబా అర్చనను గత నెల 23న ఢిల్లీలోని హెూటల్ అశోక గ్రాండ్‌లో ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ వారు నిర్వహించినటు వంటి  కార్యక్రమంలో విద్య, కళా రంగంలో ఉన్నత స్థాయి సేవలను గుర్తించి డాక్టరేట్ పట్టా ప్రధానం చేశారు. లైఫ్ టైం మెంబర్షిప్ తో పాటు నేషనల్ వైస్ ప్రెసిడెంట్ పదవి పొందారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న ప్రముఖులు బాబా అర్చన ను పూల మాలలతో శాలువాలతో సత్కరించించి జ్ఞాపికలను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ వివిధ కళా రంగంలో సేవలు అందించిన బాబా అర్చన కు గౌరవ డాక్టరేట్ పట్టా అందుకోవడం అభినందనలు తెలుపుతూ వారు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్ళాలని కోరారు.

# నర్సాపూర్ ముద్దుబిడ్డ ఎమ్మెల్యే-సునీతమ్మకి జన్మదిన శుభాకాంక్షలు..

**- వెల్దుర్తి మండల బిఆర్ఎస్ నాయకులు**

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 4



శనివారం నర్సాపూర్ నియోజకవర్గ ముద్దుబిడ్డ, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి  జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వంచ భూపాల్ రెడ్డి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, శనివారం వెల్దుర్తి మండల కేంద్రంలో కేక్ కటింగ్ కార్యక్రమం ఉదయం 10 గంటలకు నిర్వహించబడుతుందని, అట్టి కార్యక్రమం విజయవంతం చేయాల్సిందిగా, వెల్దుర్తి మండలం మాజీ సర్పంచులకు, ప్రజా ప్రతి నిధులకు, సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు ఇదే ఆహ్వానంగా భావించి సకాలంలో హాజరై మన ప్రియతమ నాయకురాలికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపాలని ఆయన కోరారు. కార్యక్రమం అనంతరం నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద జరగబోయే కార్యక్రమం ఉంటుందని, అట్టి కార్య క్రమానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పాల్గొనాల ని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అర్హులందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తాం..





**- నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ......**

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి న్యూస్

పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని నారాయణఖేడ్ నియోజకవర్గ ఎమ్మెల్యే పట్టోళ్ల సంజీవరెడ్డి అన్నారు. ఎండాకాలంలో నీటి కొరత లేకుండా చేయాలని ముందుగా బోరు బండికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం పెద్ద శంకరంపేటలోని సిసి రోడ్లను పరిశీలించారు. పెద్ద శంకరంపేట్ కేంద్రంలో మూడవ రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధనవంతులు తినే సన్నబియ్యాన్నె పేదలకు అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం లక్ష్యం అని అందుకే రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం 9 సంవత్సరాల పాలనలో రేషన్ కార్డులు ఇవ్వలేదని సన్న బియ్యం ఇస్తామని మోసం చేశారని ఎమ్మెల్యే తెలిపారు. సన్న బియ్యం పంపిణీ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం చరితాత్మకమని కొనియాడారు. త్వరలోనే అర్హులం దరికీ రేషన్ కార్డు పంపిణీ చేస్తామని తెలిపారు. వచ్చే నెల నుండి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం ప్రారంభిస్తామని వెల్లడించారు. ఒక్కొక్కటిగా ఆరు గ్యారెంటీలను పేద ప్రజల కోసం తప్పక నెరవేరు స్తామని సభాముఖంగా తెలియజేశారు. రాజకీయాలకు ఒత్తిళ్లకు తలొగ్గ కుండా పారదర్శకంగా అర్హులను ఎంపిక చేయాలని నాయకులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట్ మండల అధ్యక్షుడు రాయిని మధుసూదన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నారాగౌడ్, మాజీ ఉప సర్పంచ్ సత్యనారాయణ, ఆర్ఎన్ సంతోష్, ఇన్చార్జ్ తహసిల్దార్ శ్రీనివాస్, ఇన్చార్జ్ ఎంపీడీవో విఠల్ రెడ్డి, మాజీ ఎంపీపీ సుభాష్ గౌడ్ పట్టణ అధ్యక్షుడు గంగారెడ్డి రాజన్ గౌడ్ విట్టల్ రెడ్డి, డీలర్ పండరి, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్లు మాజీ ఎంపి

## వికారాబాద్ సిపిఓగా బాధ్యతలు స్వీకరించిన జి.వెంకటేశ్వర్లు



వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి):

వికారాబాద్ జిల్లా (సిపిఓ) ముఖ్య ప్రణాళికాధికారిగా జి.వెంకటేశ్వ ర్లు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ సిపిఒగా పని చేసిన టి.అశోక్ జాయింట్ డైరెక్టర్గా పదోన్నతిపై రాష్ట్ర కార్యాలయానికి బదిలీ అయ్యారు. డిప్యూటీ డైరెక్టర్గా పదోన్నతి పొందిన జి.వెంకటేశ్వ ర్లు వికారాబాద్ జిల్లా సిపిఒగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భం గా జి.వెంకటేశ్వర్లు మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కలిసి పూల మొక్క అందజేశారు.

## సన్న బియ్యం పంపిణీ తో పేదలకు అసలైన ప్రజాపాలన

**- యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరసింహ్మా**




వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి):

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం  పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తూ అసలైన ప్రజా పాలన అందిస్తుందని వికారాబాద్ యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరసింహ్మా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వికారాబాద్ మండల పరిధి లోని పీరాంపల్లి గ్రామంలోని రేషన్ షాపులలో రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాలతో స్థానిక నాయకులతో కలిసి సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం రేషన్ షాపులలో సన్న బియ్యం అందించడం హర్షించ తగిన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బి. గురువారెడ్డి యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేష్, అంజయ్య, భిక్షపతి, రాములు, శ్రీనివాస్ రెడ్డి, పీరాంపల్లి గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసయి సద్వినియోగపరచుకోండి

కొడంగల్ ఏప్రిల్ 04 ప్రజా జ్యోతి న్యూస్ :



రాష్ట్రంలోని అన్ని వర్గాల నిరుపేద నిరుద్యోగ యువకులకు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని చేపట్టినట్టు ఎంపీడీవో ఉషశ్రీ తెలుపుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మరియు ఈడబ్ల్యూఎస్ సంబంధిత వారు దరఖాస్తు నమోదు చేసుకోవాలని ఈ పథకం కింద రూ. లక్ష వరకు రుణం తీసుకున్న వారికి 90% రాయితీ 2లక్షల రుణం తీసుకున్న వారికి 80% రాయి 2 లక్షల నుండి నాలుగు లక్షల లోపు రుణం తీసుకున్న వారికి ప్రభుత్వం70% రాయితీ ఇవ్వనున్నట్లు ఎంపీడీవో ఉషశ్రీ తెలిపారు ఈ పథకం కు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 14 వరకు ప్రభుత్వం అవకాశం కల్పించింది అన్నారు. ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవడానికి కుల ఆదాయ ధ్రువపత్రాలతో ఆన్లైన్లో ఈనెల 14 లోపు దరఖాస్తు చేసుకొని ఈ హార్డ్ కాపీలను మున్సిపల్ కార్యాలయాలు ఎంపీడీవో కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాలలో అందించాలని సూచించారు.

## గ్రామ పాలనాధికార్ల నియామకం కోసం దరఖాస్తుల ఆహ్వానం

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ (ప్రజాజ్యోతి )ఏప్రిల్ 04 :

గ్రామ పాలనాధికా రులుగా పని చేయడానికి ఆసక్తి కలిగిన మాజీ వీఆర్ఓ లు/ వీఆర్ఎలు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు ఈ నెల 16వ తేదీలోపు గూగుల్ ఫామ్ (%https://forms.gle/AL3S8r9E2Dooz9Rc7) నందు దరఖాస్తు చేసు కోవాలని తెలిపారు. స్వయంగా సంతకం చేసిన కాపీని కలెక్టర్ కార్యాలయం(సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం)లో సమర్పించాలని అన్నారు. పని స్వభావం, నియమ నిబంధనలతో పాటు ఇతర వివరాల కోసం https://ccla.telangana.gov.in వెబ్సైట్ ను సందర్శించవచ్చని కలెక్టర్ సూచించారు. ఆసక్తి గల మాజీ వీఆర్ఓ లు/ వీఆర్ఎలు నిర్ణీత గడువు లోపు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## ఆర్టీసి కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఉమ్మడి జిల్లా కార్గో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ఇసాఖ్**

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి

ఆర్టీసీ అధ్వర్యంలో కొనసాగుతున్న కార్గో సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి జిల్లా కార్గో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ఇసాఖ్ అన్నారు. శుక్రవారం పెద్దశంకరంపేటలోని ఆర్టీసి బస్టాండ్లోని కార్గో సెంటర్ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు శ్రీరామనవమి సందర్భంగా స్వామి వారి తలంబ్రాలు, ముత్యాలను కార్గో ద్వారా ఇంటి వరకు అందిస్తున్నామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని, ఉమ్మడి జిల్లాలో 20 కార్గో సెంటర్ల ద్వారా ప్రజలకు సేవలం దిస్తున్నామ న్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ ఎక్స్యూటీవ్ శివశంకర్, రీజినల్ కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్, పేట కార్గో సిబ్బంది వైద్యనాథ్. గ్రామస్థులు గుడి చంద్రశేఖరశర్మ తదితరులున్నారు.

# వేసవిలో పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండండి

**- బెట్టింగ్ యాప్, చెరువుల వద్ద ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రతలు పాటించండి**

**- ఖేడ్ ఎస్సై విద్యాచరణ్ రెడ్డి**

నారాయణఖేడ్:



వేసవిలో పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని నారాయణఖేడ్ ఎస్సై విద్యాచరణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణ ఖేడ్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం వేసవికాలంలో పిల్లలు ఈతకు చెరువులు, కుంటల వద్ద వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పాటించాలన్నారు. గతంలో పిల్లలు ఈతకు వెళ్లి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం ఐపీఎల్ కొనసాగుతుందని, పిల్లలు బెట్టింగ్ యాప్ లు వాడకుండా జాగ్రత్త పాటించాలన్నారు. సెలవులలో ఇతర గ్రామాలకు వెళుతున్నప్పుడు నాణ్యమైన వస్తువులు తమ తోడు తీసుకెళ్లాలన్నారు. ఇంటి చుట్టుపక్కల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎక్కడైనా బెట్టింగ్ నిర్వహిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచార అందించిన వారి పేర్లు కోపంగా ఉంచుతామన్నారు.

# నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**- నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి.**

నారాయణఖేడ్:



నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల హామీని అమలు చేస్తూ, పౌరసరఫరాల శాఖ ద్వారా ప్రతి పేద కుటుంబానికి ఒక్కొకరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ పథకాన్ని శాసనసభ్యులు శుక్రవారం ప్రారంభించారు. నిజాంపేట్ మండల కేంద్రంలోని రేషన్ షాప్ వద్ద రిబ్బన్ కట్ చేసి, పంపిణీ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే మైనార్టీ స్మశానవాటిక వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రతి పేదవాడికి కడుపు నిండా నాణ్యమైన సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే ప్రతి గ్రామానికి, తండాలకు సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు మంజూరు చేశాం. ఎండాకాలంలో నీటి సమస్యలు తలెత్తకుండా ముందుగానే చర్యలు తీసుకుంటున్నాం," అన్నారు. అలాగే గత ప్రభుత్వ కాలంలో పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో ప్రజలు నిరుత్సాహానికి లోనయ్యారని, ప్రస్తుతం తమ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు జారీ చేస్తోందని, పేదల ముఖాల్లో చిరునవ్వులు నింపే పని కాంగ్రెస్ పార్టీ చేస్తోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అశోక్ చక్రవర్తి, ఎమ్మార్వో, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ గౌడ్, రమేష్ చౌహాన్, మాజీ ఎంపీటీసీ లింగారెడ్డి, మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి, రాధా కిషన్ సెట్, గౌలి రాములు సెట్, శంకర్, శ్రీకాంత్, నారాయణ రెడ్డి, పండుగ కిష్టయ్య, వహబ్, హమీద్ ఖాన్, ఇస్మాయిల్, నహీం, రహమద్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ రవి, షాదుల్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు కూడా పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## మాట ఇచ్చాం పథకం అమలు చేస్తున్నాం పేదలకు కడుపు నింపేందుకే సన్న బియ్యం పథకం.

**- కాంగ్రెస్ యూత్ నాయకులు మహిపాల్ రెడ్డి**

నారాయణఖేడ్:



నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టేందుకే సన్న బియ్యం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని యూత్ కాంగ్రెస్ నాయకులు మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మనూర్ మండలం, పుల్కుర్తి గ్రామంలో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రజా ప్రభుత్వంలో ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తూ పేదవాడికి కడుపు నిండా అన్నం పెట్టాలనే సంకల్పంతో సన్న బియ్యం రేషన్ దుకాణాల ద్వారా అందిస్తున్నారు . ఈ సందర్భంగా రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 15 నెలల్లో నే బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రం అభివృద్ధి వైపు ప్రయాణించే దిశగా వెళ్తుంది అని, ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యం పంపిణీ చేస్తున్నందుకు పుల్కుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు కలిసి పెద్దయెత్తున ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి , జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గార్ల చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మహిపాల్ రెడ్డి , వైజ్యనాథ్, ర్యాకల నర్సింలు, ఇనందార్ మాలిక్, ప్రతాప్ రెడ్డి, సలాం సాబ్, కాలక్ సాబ్, మెత్రి బాలప్ప, మొహమ్మద్, లాలప్ప, యూనుస్, కిష్టప్ప, ఎల్గోయి ప్రవీణ్, బీ.లాజర్, చాకలి వంశీ, అంజయ్య డీలర్ మరియు మహిళలు మంగలి శకుంతల,లక్ష్మి, పార్వతి, గాండ్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ వివాదం..

- అన్ని రేషన్ షాపులలో ప్రధానమంత్రి చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలి...
- తహసిల్దార్ కి వినతి పత్రం సమర్పించిన బిజెపి నాయకులు

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 4

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాప్‌ల వద్ద ప్రధానమంత్రి చిత్ర పటాన్ని ఏర్పాటు చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. వెల్దుర్తి మండల బిజెపి అధ్యక్షుడు పడిగా దాసు ఆధ్వర్యంలో శుక్రవారం బిజెపి నాయకులు తాసిల్దార్ కృష్ణకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోల బియ్యం ఇస్తుందని, రాష్ట్రప్రభుత్వం కేవలం ఒక కిలో బియ్యం మాత్రమే ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెబుతుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రధానమంత్రి చిత్రపటాన్ని రేషన్ షాపుల వద్ద



ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు అంగిరిపేట శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు బాలకిషన్, మాజీ ఉప సర్పంచ్ కర్రే వెంకటేశం, గడ్డం నాగరాజు, శివరాములు, యాదగిరి, విక్రం, మల్లేష్ గణేష్ ఇతర నాయకులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా బోనాల జాతర ఆకట్టుకున్న శివసత్తుల పూనకాలు

- వార్షికోత్సవం సందర్భంగా పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించిన రాంపూర్ గ్రామస్తులు

అల్లాదుర్గం(అందోలు), ఎప్రిల్04, (ప్రజాజ్యోతి):

ప్రఖ్యాతిగాంచిన పెద్దమ్మ తల్లి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా రాంపూర్ గ్రామస్తులు బోనాల ఊరేగింపు జాతర శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎంతో విశిష్టత కలిగిన పెద్దమ్మ తల్లి ఆలయం పునర్నిర్మాణం చేసి శుక్రవారానికి సంవత్సరం పూర్తవుతుండడంతో వార్షి కోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ప్రవీణ్ పంతులు ఆధ్వర్యంలో అమ్మవారికి ఉదయం అభిషేకం నిర్వహించి, విశిష్ట పూజలు జరిపించారు. గ్రామస్తులంతా వారి వారి మొక్కలకు అనుగుణంగా అమ్మవారికి ఒడి బియ్యం నింపి సంబరపడ్డారు. సాయం కాలం ప్రతి ఇంటి నుండి బోనాలు ఊరేగింపుగా బయలుదేరి గ్రామం లోని కూడళ్ల వద్ద జరిగిన శివశక్తుల పూనకాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. డబ్బు చప్పుల్ల నడుమ బోనమెత్తిన మహిళల పూనకాల ఆటలు చూపరుల దృష్టి మరల్చకుండా చేశాయి. యువకులు అడు గడుగునా టపాసులు కాలుస్తూ ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ



సంతోషంగా ముందుకు సాగారు. సాయంత్రం నాలుగు గంటలకు మొదలైన బోనాల ఊరేగింపు రాత్రి ఎనిమిదింటి వరకు కొనసాగింది. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమైన పెద్దమ్మ తల్లికి తమ మనసులో తలుచుకుంటూ గ్రామస్తులంతా అమ్మవారికి బోనాలు సమర్పించారు. వార్షికోత్సవం సందర్భంగా ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ భారీ ఎత్తున నిర్వహించారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉదయం 10 గంటలకు మొదలై రాత్రి వరకు కొనసాగింది. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, పరిసర ప్రాంత ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ బోనాల జాతరను విజయవంతం చేశారు.

# సుప్రీం తీర్పుతోనైనా రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి

- ఎచ్ సి యు ప్రాంతంలోని జీవ వైద్యాన్ని కాపాడాలి
- జోగిపేట భాజాపా పట్టణ అధ్యక్షులు శివశంకర్

అందోలు, (ప్రజాజ్యోతి):

గురువారం వెలబడిన సుప్రీం తీర్పుతోనైనా రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని జోగిపేట పట్టణ అధ్యక్షుడు గోపనపల్లి శివ శంకర్ అన్నారు. యూనివర్సిటీ భూములు కాపాడాలన్న విద్యార్థుల పోరాటాన్ని, ఆ ప్రాంతంలో ఉన్న జీవవైవిద్యాన్ని పరిగణలోకి తీసుకొని అత్యున్నత ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వానికి మొట్టికాయలు వేసింది. విద్యార్థులను ఎక్కడికక్కడ నిర్బంధించి రాత్రికి రాత్రి వందలాది బుల్డోజర్ల సాయంతో నాలుగు వందల ఎకరాల పరిధిలో ఉన్న అడవినంతా నాశనం చేసే ప్రయత్నం చేసిన ఈ ప్రభుత్వం చేపట్టిన హేయమైన చర్య సహింప లేనిది. ప్రజల సమస్యలు గాలికి వదిలేసి, ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడం చేతగాక, రేవంత్ రెడ్డి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని విమర్శించారు. దోచుకుని దాచుకోవడం కాంగ్రెస్ కు వెన్నతో పెట్టిన విద్య అని, అందులో భాగంగానే ఈ ప్రభుత్వం భూములు అమ్ము కోవాలని చూస్తుందని, ఈ చర్యను రాష్ట్ర ప్రజలు ముమ్మాటికి సహించ రని అన్నారు. హెచ్ సి యు విద్యార్థులకు మద్దతుగా తమ పార్టీ యువ



మోర్చా కదలి రావాలని పిలుపునిస్తే ముందస్తు అరెస్టులు చేసి అడ్డుకు న్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడం చేతకాని ప్రభుత్వం ఇలాంటి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని వెంటనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# "ఈనెల 6న సీతారాముల కళ్యాణం

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

ఈ నెల 6 న శ్రీ రామ నవమి సందర్భంగా కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో జరిగే శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అందజేసిన కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానం చైర్మన్ ఈఓ లావణ్య. మాజీ ధర్మకర్త మధుసాగర్, ఆలయ అధికారి వెంకటయ్య, అర్చకులు సంతోష్, ముత్యాల శర్మ, పవన్ పాల్గొన్నారు.



# సిర్గాపూర్ లో సన్న బియ్యం పంపిణీ చేసిన తహశీల్దార్



సిర్గాపూర్ ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని రేషన్ షాపుల్లో శుక్రవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ ఉమా శంకర్ బియ్యం తూకం చేసి వినియోగదారులకు సన్న బియ్యం అందజేసి ప్రారంభించారు. రేషన్ కార్డు అర్హత కలిగి ఉన్న అందరికీ సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తహశీల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్ఐ మదన్, తాజా మాజీ సర్పంచ్ జంగం స్వప్న శంకరయ్య స్వామి, తాజా మాజీ ఎంపీటీసీ పీరప్ప, స్థానిక డీలర్ మహేశ్వర్ సెట్ ఉన్నారు.

# పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తా:ఎస్సై వెంకట్ రెడ్డి

సిర్గాపూర్ ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి):



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల, పరిధిలోని ప్రజలకు ఎస్సై వెంకట్ రెడ్డి శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ముఖ్య గమనిక జారీ చేశారు. పాఠశాల, కళాశాల చదువు కుంటున్న విద్యార్థులు ఎగ్జామ్స్ అయిపోవడం వల్ల వారు ఎక్కడ తిరుగు తున్నారో తల్లిదడ్రులు కని పెట్టాలి. పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారో తెలుసుకోవాలి. పిల్లలకు చెరువులు, నదుల వద్దకు పోయి స్విమ్మింగ్ అని వాటర్ లో దూకి ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలు ఉన్నాయని అన్నారు. అలాగే చెడు అలవాట్లకు బానిస కాకుండా చూడాలి. ముఖ్యంగా అమ్మాయిల విషయాలల్లో తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి. పిల్లలు ఏమ్ చేస్తున్నారో ఫోన్లను కనిపెడుతూ ఉండాలి. తెలిసి తెలియని వయసులో పక్క దారి పట్టి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. పిల్లలు మద్యం, మాదకద్రవ్యలకు దూరంగా ఉంచాలి. మైనర్ పిల్లలకూ వాహనాలు ఇవ్వడం నేరమని ఒకవేళ ఇస్తే తల్లి దండ్రులపై కేసు నమోదు చేస్తామన్నారు. కాబట్టి తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

# నేడు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

- మండల పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్ గుప్తా

కొల్చారం (ప్రజాజ్యోతి)



నర్సాపూర్ నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి సునీతాలక్ష్మారెడ్డి జన్మ దినం పురస్కరించు కొని శనివారం మండలం కేంద్రం కొల్చారంలో ఉదయం కేక కటింగ్ మరియు ప్రభుత్వ ఆసుపత్రి లో పండ్లు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయబడినదని మండల పార్టీ అధ్యక్షుడు గౌరీశంకర్ గుప్తా పేర్కొన్నారు. మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు, మండల మాజీ జడ్పిటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలు సర్పంచు లు ప్రస్తుత సింగిల్ విండో చైర్మన్‌లు మరియు అన్ని గ్రామాల బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు, అందరూ విచ్చేసి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రంగారెడ్డి జిల్లా బిజెపి నూతన కార్యాలయం ప్రారంభోత్సవం




ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో మనసురాబాద్ డివిజన్లో ఏర్పాటు చేసిన జిల్లా బిజెపి నూతన కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో వనిపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రానున్న రోజులలో బిజెపి కార్యాచరణను మరియు అటల్ బిహారీ వాజపేయి ఉత్సవాలు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంబేద్కర్ పూలే జయంతి ఉత్సవాల గురించి అలాగే రానున్న ఎలక్షన్లలో బిజెపి పార్టీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తానని మాట్లాడడం జరిగింది. కార్యక్రమంలో బూర నర్సయ్య గౌడ్ ,పేరాల శేఖర్ జీ,సుభాష్ చందర్ జీ,శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జీ రవి కుమార్ యాదవ్, జోగ్రిగల శ్రీకాంత్ ,కొత్త రవీందర్ గౌడ్ ,కళ్ళెం బాల్ రెడ్డి,చెన్నకేశవ రెడ్డి, కొప్పుల నరసింహ రెడ్డి, లచ్చి రెడ్డి ,కళ్ళెంనవజీవన్ రెడ్డి,బండారి భాస్కర్ ,మహిళా మోర్చా నాయకులు గీతా రెడ్డి గంగాధర్ రెడ్డి, శివసింగ్, అనిల్ గౌడ్,రాధాకృష్ణ యాదవ్, హనుమంత నాయక్, నరేంద్ర ముదిరాజ్,సంజీవ్, అశోక్ , మహిళా మోర్చా నాయకులు, బీజేవైఎం నాయకులు, ఎల్బీనగర్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొనడం జరంగింది

## ప్రభుత్వ భూములు వెలిసిన బేస్మెంట్లను తొలగించిన రెవెన్యూ అధికారులు





కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4(ప్రజా జ్యోతి):

కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని కైసర్ నగర్ సర్వేనెంబర్ 342 ప్రభుత్వ భూముల్లో అక్రమంగా చేపట్టిన బేస్మెట్లను అధికారులు రెవెన్యూ అధికారులు కూల్చివేయించారు. ఈ ఘటనతో అక్రమ నిర్మాణదారుల్లో ఆందోళన నెలకొనగా. వారిని ప్రోత్సహించి సొమ్ము చేసుకున్న నాయకులు, దళారుల గుండెల్లో గుబులు పుట్టినట్లయ్యింది. మండల పరిధిలోని కైసర్ నగర్ సర్వేనెంబర్ 342 లో అక్రమంగా నిర్మాణాలు చోటుచేసుకోవడంతో ఈ నెల 1న ' కైసర్ నగర్ 342లో ఆగని కబ్జాలు అనే ' శీర్షికన 'ప్రజా జ్యోతి' కథనం ప్రచురించింది. దీనికి స్పందించిన రెవెన్యూ రెవెన్యూ అధికారులు గురువారం సాయంత్రం అక్రమంగా నిర్మించిన బేస్మెట్లను తొలగించారు. కబ్జాదారులు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు

## ఏఐసీసీ మరియు టీపీసీసీ ఆదేశాల మేరకు 126 డివిజన్ జగద్గిరిగుట్టలో నిర్వహించిన

### - జై బాపు.. జై భీమ్.. జై సంవిధన్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 4(ప్రజా జ్యోతి)



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 126 డివిజన్ జగద్గిరిగుట్ట పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ డివిజన్, మండల స్థాయి స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు అనంతరం ఒక్క బస్తి నుండి మరొక బస్తికి మహాత్మ గాంధీ,బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలతో పాదయాత్రను చేపట్టారు ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఇటీవలే బిజెపి ప్రభుత్వం మహాత్మగాంధీ వారసత్వాన్ని, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అవమానించడం చాలా బాధాకరం అన్నారు..బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాసౌమ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందాన్నారు. జై బాపు.. జై భీమ్.. జై సంవిధన్ కార్యక్రమం క్షేత్రస్థాయిలో 26 జనవరి 2026 సంవత్సరం పాటు జిల్లా,డివిజన్, మండల, గ్రామ స్థాయిలలో సన్నాహక సమావేశాలు, పాదయాత్రలు నిరంతరాయంగా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్ ,కృష్ణ గౌడ్, రషీద్, ఐలయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ, స్వాతి, నరేష్ గౌడ్, నరేందర్ రెడ్డి, రవికుమార్, తిరుమలరెడ్డి, జనార్దన్, కౌసల్య, చంద్రకళ, సాయి, ప్రవీణ్,అనిత మరియు డివిజన్, మండల,బూత్ స్థాయి స్థానిక నాయకులు, మహిళలు, కాలనీ వాసులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్


శేరిలింగంపల్లి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):



మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి దేశ వ్యాప్తంగా జై-బాపు, జై-భీమ్, జై-సంవిధాన్ ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఏఐసీసీ, తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, రంగారెడ్డి డీసీసీ అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి నేతృత్వంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశం చేవెళ్ల మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మదీనగూడా కిన్నెర గ్రాండ్ హోటల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టిపిసిసి జనరల్ సెక్రటరీ, కనెక్ట్ సెంటర్ ఇంచార్జ్ శ్రీ.దుర్గం భాస్కర్, చేవెళ్ల/శేరిలింగంపల్లి నియోజకవర్గ జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ టీపీసీసీ కోఆర్డినేటర్, గుత్తా అమిత్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జి మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొని నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సందేశాను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మహాత్మాగాంధీ, అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించుకుందామన్నారు.ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం కార్యక్రమం జరుగుతుందని, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు,మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం గోడపత్రిక ఆవిష్కరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి, ఏప్రిల్ 4, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-




రాజీవ్ యువ వికాసం గోడపత్రికను శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డిలో ఆవిష్కరించారు. జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన రాజీవ్ యువ వికాసం గోడపత్రికను మంత్రి ఆవిష్కరించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల నిరుపేద నిరుద్యోగ యువకులకు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని చేపట్టినట్టు తెలిపారు ఈ పథకం కింద రూ. లక్ష వరకు రుణం తీసుకున్న వారికి 90% రాయితీ 2లక్షల రుణం తీసుకున్న వారికి 80% రాయి 2 లక్షల నుండి నాలుగు లక్షల లోపు రుణం తీసుకున్న వారికి ప్రభుత్వం 70% రాయితీ ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు ఈ పథకం కు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 14 వరకు ప్రభుత్వం అవకాశం కల్పించింది అన్నారు. ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవడానికి కుల ఆదాయ ధ్రువపత్రాలతో ఆన్లైన్లో ఈనెల 14 లోపు దరఖాస్తు చేసుకొని ఈ హార్డ్ కాపీలను మున్సిపల్ కార్యాల యాలు ఎంపీడీవో కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రా లలో అందించాలని సూచించారు ఈ పథకం పై విస్తృత స్థాయి అవగాహన కల్పించండి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుందన్నారు . అందులో భాగంగా గోడ పత్రికను ఆవిష్కరించినట్లు మంత్రి తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి జగదీష్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ/ గిరిజన సంక్షేమ శాఖ(ఇంచార్జి) అధికారి అఖిలేష్ రెడ్డి, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రామాచారి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ పకడ్బందీగా పర్యవేక్షించాలి

- అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ప్రతీ నెల సకాలంలో సజావుగా పంపిణీ జరగాలి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి ఉత్తమ్ కుమార్, సీ.ఎస్ శాంతికుమారి

సంగారెడ్డి, ఏప్రిల్ 4, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత సన్నబియ్యం పంపిణీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారితో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతీ పేద కుటుంబానికి నాణ్యమైన సన్నబియ్యం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిందన్నారు. సంవత్సరానికి సుమారు రూ.13, వేల కోట్ల భారం ఉన్నా కూడా ఆహార భద్రత కోసం ప్రభుత్వంఈ చర్యలు చేపట్టిందని వెల్లడించారు. రాష్ట్రంలో 80-84% మంది నిరుపేదలకు ఈ పథకం ద్వారా లబ్ది జరుగుతోందని పేర్కొన్నారు. బియ్యం పంపిణీ సజావుగా సాగేందుకు జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. రేషన్ దుకాణాల్లో నిల్వలు సమయానికి చేరేలా, డీలర్లు కార్డుదారుల సంఖ్య మేరకు సరిపడా నిల్వలు ఉంచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పంపిణీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, ఎక్కడైనా అవినీతి, అక్రమాలు జరిగినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నెల 6న శ్రీరామ నవమి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలంలో దళిత, గిరిజన కుటుంబాలతో కలిసి భోజనం చేయనున్నారని తెలిపారు. దీనిని పురస్కరించు కుని జిల్లాలలో ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులు పేదల ఇళ్లలో వారితో కలిసి భోజనం చేయాలని సూచిం చారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ జిల్లాలో సన్న బియ్యం పంపిణీ సజావుగా కొనసాగుతోందన్నారు. నాణ్యమైన బియ్యం ఉచితంగా అందించ డం పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇంకా సన్న బియ్యం అందని వారికి కూడా ప్రత్యేక ప్రణాళికలతో త్వరి తగతిన పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. సజావు గా పంపిణీ జరిగేలా రేషన్ డీలర్లకు ముందస్తు సూచనలు జారీచేయడం జరిగిందన్నారు. ఆహార భద్రతా కార్డు వున్నవారందరికి బియ్యం చేరేలా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో పోషకాహార లోపంతో వున్న పిల్లలపై దృష్టి సారించాలి

- మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్

సంగారెడ్డి, ఏప్రిల్ 4, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్రంలో పోషకాహార లోపాన్ని తగ్గించడం పై బ్రెయిన్ స్టోర్మింగ్ సెషన్ సమావేశాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్ అధ్వర్యంలో హైద్రాబాద్‌లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సంగారెడ్డి జిల్లా నుండి జిల్లా మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారిణి లలిత కుమారి, సి.డి.పి.ఓ చంద్రకళ హాజర వడం జరిగింది. రాష్ట్రస్థాయిలో పోషకాహార లోపంతో వున్న పిల్లలపై దృష్టి సారించాలని ఈ సమావేశం నిర్వహించడం జరిగింది.స్వయం సహాయక బృందాలు,ఆరోగ్య సిబ్బంది ఆశలు, అంగన్వాడీ కార్యకర్తలు అందరూ కలిసి గ్రామ స్థాయిలో సందర్శనలు చేయాలి అని మరియు ఎత్తుకు తగిన బరువు లేని(సామ్ , మామ్) పిల్లలు , గర్భిణీ,బాలింతలకు గృహ సందర్శనకు చేసి బలోపేతం చేయాలి అని తెలంగాణ రాష్ట్రం మహిళా శిశు సంక్షేమశాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్ తెలియ జేశారు. సేంద్రియ ఎరువలతో న్యూట్రిషన్ కిచెన్ గార్డెన్ కూడా బలోపేతం చేయాలి అని చెప్పడం జరిగింది.ప్రతి నెల జరిగే (విలేజ్ హెల్త్ అండ్ శానిటేషన్, న్యూట్రిషన్ డే) ప్రోగ్రాంలో కూడా ఆశలు, అంగన్వాడీ కార్యకర్తలు అన్ని శాఖల ఆధ్వర్యంలో అందరి సహకారంతో ముందుకు వెళ్తే ఎవరైతే అంగన్వాడికి రానీ పిల్లలను గుర్తించి వారినీ కూడా గృహ సందర్శనలు చేసి బలోపేతం చేయడమే కాకుండా గర్భిణీలు బాలింతలల్లో పోషకాహారలోపంని తగ్గించవచ్చని సూచించారు. పోషకాహార లోపాన్ని నిర్మూలించడానికి అన్ని శాఖల సమన్వ






యంతో గ్రామ స్థాయిలో ఈ సందేశాన్ని అందించాల్సిందిగా ఈ కార్య క్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. తెలంగాణ రాష్ట్రంలో పోషకాహార లోపం తగ్గించడంపై జిల్లా మరియు గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని ఈ సమావేశంలో సూచించారు. జిల్లా స్థాయిలో ప్రతి అంగన్వాడి సెంటర్ పరిధిలో పోషకాహార లోపం వున్న పిల్లలపై, గర్భిణులు, బాలింతల పై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారి ఆరోగ్యం పట్ల మరియు జిల్లాలో పోషకాహార లోపాన్ని నిర్మూలించడానికి కృషి చేస్తామని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి తెలిపారు.

# డా. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

సంగారెడ్డి, ఏప్రిల్ 4, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

సంగారెడ్డి పట్టణంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు. డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని శనివారం 05-04-2025 న విగ్రహ పూలమాలలు వేసి ఘనంగా జరిపేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం సంగారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి కార్యాలయం పక్కన ఉన్న డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని కోరారు.డా. బాబు జగ్జీవన్ రామ్ సేవలు, సమాజానికి చేసిన త్యాగాలు ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ జయంతి వేడుకల ద్వారా యువతలో సామాజిక న్యాయం, సమానత్వం పట్ల అవగాహన పెంచాలని అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు, యువకులు, సామాన్య ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలని విజయవంతం చేయాలన్నారు. పుష్పాంజలి కార్యక్రమంతో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు, బాబూ జీవిత విశేషాలను వివరించే ఉపన్యాసాలు కూడా నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ జయంతి వేడుకలు ప్రజల ఐక్యతను ప్రతిబింబించేలా, ఆయన ఆత్మీయంగా ఆవిష్కరించిన విలువలను కొనసాగించేలా జరుపుకుందామని పేర్కొన్నారు.

# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా సొంటి రెడ్డి పున్నారెడ్డిని ఆహ్వానించిన వివిధ కాలనీల కమిటీలు



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 4(ప్రజా జ్యోతి)

వివిధ కాలనీల నుండి కాంగ్రెస్ రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వానం అందించడం జరిగినది ఉమా దేవి నగర్ ఆలయ కమిటీ సలహాదారులు కరుణాకర్ రాజు, రాములు గౌడ్ మరియు ఆలయ కమిటీ చైర్మన్ అశోక్ చారి, వైస్ చైర్మన్ కూర రాజు, సభ్యులు శ్రీనివాస యాదవ్, శ్రీరామ రాజు, శంకర్, రాజు, సంతోష్ పాల్గొన్నారు.ఎన్టీఆర్ నగర్ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ , చంద్రశేఖర్ గౌడ్, రాజలింగం గౌడ్, పుల్లారెడ్డి , శ్రీనివాస శెట్టి, ఆంజనేయులు పాల్గొన్నారు పీఎం రెడ్డి నగర్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, వైస్ ప్రెసిడెంట్స్ రమేష్,మల్లేష్ ,జనరల్ సెక్రటరీ విష్ణువర్ధన్ రెడ్డి , లింగారెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఫ్లిప్‌కార్ట్ 'హోల్‌సేల్ వ్యాపారీ దివస్' ప్రారంభం




ముషీరాబాద్, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి) :

తమ కిరాణా భాగస్వాములకు ఆదా, లాభాలు పెంచేందుకు భారత దేశంలోని ఫ్లిప్‌కార్ట్ గ్రూప్‌కు చెందిన బి2బి మార్కెట్ ప్లేస్ ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ వ్యాపారీ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ వైస్ ప్రెసిడెంట్ అధిపతి దినకర్ అయిలవరపు శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ సేల్ తన సభ్యులకు సాధికారత కల్పించడంలో ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ నిబద్ధతకు నిదర్శనం అన్నారు. వారితో బలమైన అనుబంధాన్ని కొనసాగిస్తూ మరింత విలువ ఇస్తుందన్నారు.ఏప్రిల్ 5 నుంచి 13 వరకు ఈ సేల్ కొనసాగుతుందన్నారు. ఈ సేల్ అన్ని ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ స్టోర్స్, ఆన్ లైన్ ప్లాట్ ఫాం/మొబైల్ అప్లికేషన్ లో అందుబాటులో ఉంటుందన్నారు.

# అజిత్ నగర్ చౌరస్తాలో తనిఖీలు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

- రాజేందర్ నగర్ ట్రాఫిక్ ఎస్ ఐ ప్రభాకర్

మొయినాబాద్ ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి )

నిత్యం తనిఖీలు చేస్తున్న మారని వావన దారులు కళాశాల విద్యార్థులు హెల్మెట్ ధరించకపోవడం త్రిబుల్ రైడింగ్ వంటి కేసులు చాలా వస్తున్నాయి రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఎస్. ఐ ప్రభాకర్ తెలిపారు,మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజిత్ నగర్ చౌరస్తాలో శుక్రవారం సాయంత్రం సమయంలో ఫిస్ట హౌస్‌హోటల్ ముందు తనిఖీలు నిర్వహించగా, పెండింగ్ చాలన్లు, లైసెన్స్ లేకపోవడం, మొబైల్ ఫోన్ డ్రైవింగ్, ఎక్కువ పునర్వతం, అవుతున్నాయి, రాజేందర్ నగర్ ట్రాఫిక్ ఎస్ ఐ ప్రభాకర్ తెలిపారు,

## చేవెళ్ల ఏసీపికి పుట్టినరోజు శుభాకాంక్షల వెల్లువ



చేవెళ్ల ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి):

చేవెళ్ల ఏసీపీ కిషన్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఏసిపి పుట్టినరోజు సందర్భంగా రేగడి ఘనపూర్ మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, గొల్లపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మణ్ గౌడ్, కందికొండ విగ్నేష్ గౌడ్, తంగడపల్లి సత్తయ్య గౌడ్, రమేష్ గౌడ్, అత్తెలి రాఘవేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారిని శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారికి ఏసీపి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయంపై దృష్టి పెట్టాలి

**- గవర్నర్ విష్ణుదేవ్ వర్మ**



శంకర్ పల్లి ఏప్రిల్ 4(ప్రజా జ్యోతి )

ప్రభుత్వం సేంద్రియ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని సేంద్రియ వ్యవసాయం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతుందని రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. శంకర్పల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని బద్దం సురేందర్ రెడ్డి ఫంక్షన్ హాల్లో ఏకలవ్య గ్రామీణ వికాస్ పౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సేంద్రియ వ్యవసాయం అవగాహన కల్పించడానికి సేంద్రియ రైతు సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవా వర్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు అక్కడ ఏర్పాటు చేసిన వ్యవసాయ స్టాలను పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయాన్ని అనుసరించడం లో ప్రకృతి సంరక్షించడంతో పాటు ప్రజల ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం సేంద్రియ వ్యవసాయం పై దృష్టి పెట్టాలని ప్రకృతి ఆధారిత సేంద్రియ వ్యవసాయాన్ని రైతులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్న ఏకలవ్య ఫౌండేషన్ సభ్యులను అభినందించారు తాను త్రిపుర లో మంత్రిగా పనిచేసినప్పుడు సేంద్రియ వ్యవసాయం గురించి రైతులకు అవగాహన కల్పించాలని గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, సతీష్ రెడ్డి, ఏకలవ్య ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో సెలవుల్లో పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండండి

**- ద్విచక్ర వాహనంపై బెట్టింగ్ యాప్, చెరువుల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రతలు పాటించండి**

**- ఎస్సై.విద్యాచరణ్ రెడ్డి**

కల్హేర్. 4.ఏప్రిల్ ప్రజాజ్యోతి



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో ని తల్లిదండ్రులకు విజ్ఞప్తి వేసవిలో సెలవుల్లో పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని నారాయణఖేడ్ ఎస్సై విద్యాచరణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. వేసవి సెలవులలో ఇంటివద్ద ఉంటున్న పిల్లల ఏం చేస్తున్నారు, ఎక్కడికి వెళ్తున్నారు తల్లిదండ్రులు గమనించాలి అన్నారు. కొందరు చిన్నారులు వేసవితాపాన్ని తట్టుకోలేక స్నేహితులతో కలిసి చుట్టుపక్కల గల చెరువులు, కుంటల వద్దకు ఈతకోసం వెళ్తారు కాబట్టి తల్లిదండ్రులు పిల్లలను కనిపెట్టుకొని ఉండాలి అన్నారు. గతంలో కొందరు చిన్నారులు ఈతకోసం వెళ్లి ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి అన్నారు.అంతే కాకుండా ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ కొనసాగుతున్నందున పిల్లలు బెట్టింగ్ యాప్లు వాడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. సెలవులలో ఇతర గ్రామాలకు వెళుతున్నప్పుడు విలువైన వస్తువులు, నగదు తమతో తీసుకెళ్లాలన్నారు.ఇంటి చుట్టుపక్కల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ముఖ్య గమనిక ద్విచక్ర వాహనంలో పిల్లలకు ఇవ్వకపోవడం మంచిదని ఒకవేళ పిల్లలు వాహనం నడిపిస్తూ పోలీసులకు పట్టుబడితే వాహన యజమాని పై కేసు నమోదు చేస్తామని. కావున మేజర్ కానీ పిల్లలు ద్విచక్ర వాహనంలో గాని నడిపించకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనాఎక్కడైనా బెట్టింగ్ నిర్వహిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గొప్యంగా ఉంచుతామన్నారు. కావున నారాయణఖేడ్ నియోజకవర్గం లోని పరిసరాల ప్రాంతంలోని మండల కేంద్రాల్లో మరియు గ్రామాల్లో ఉన్న తల్లిదండ్రులు పోలీసుల యొక్క విజ్ఞప్తిని గ్రహించగలరని తెలిపారు

## జనం గుండె గొంతుకలైన 100 మంది అక్షర యోధులకు ఉగాది పురస్కారాలు

**- తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు**

ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి



ఈ నెల 12వ తారీకున విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఉత్తమ తెలుగు ఉగాది పురస్కారాలు ప్రధాన ఉత్సవం ఘనంగా జరగబోతుందని టీజేఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రంగనాయకులు ఈ సందర్భంగా తెలియజేశారు 2024 లో 45 మంది, 2025 లో 45 మంది ఎంపిక, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేకంగా 10. ఈ ఏడాది 25 విభాగాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లోని ఒక్కో ఉమ్మడి జిల్లా నుండి ఒకరిని ఎంపిక చేశాం అని అన్నారు అవార్డు గ్రహీతలకు రూ. 5వేలు నగదుతో కూడిన పురస్కారం, ప్రశంసాపత్రం, రూ.20 లక్షల ప్రమాద బీమా ఉంటుందని తెలియజేశారు ముఖ్య అతిథులుగా సుప్రీంకోర్టు 48వ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ మరియు అత్యున్నత తెలుగు ప్రముఖులు, ఆత్మీయులు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు వెల్లడించారు అక్షరాస్త్రాలతో సమాజాన్ని చైతన్య పరిచే బృహత్తర బాధ్యతను నిర్వర్తిస్తున్న జర్నలిస్టులకు 'ఉత్తమ తెలుగు జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు' అందించి, గౌరవించాలని 'తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం నిర్ణయించిందని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల నుండి 100 మంది ఉత్తమ జర్నలిస్టులకు ఈ నెల 12 తారీఖున విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పురస్కారాలు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి భారత సుప్రీంకోర్టు 48వ ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకట రమణ ముఖ్య అతిథిగా హాజరై తన స్వహస్తాలతో పురస్కారాలు అందజేయనున్నట్లు మేడవరపు రంగనాయకులు తెలిపారు. విశిష్ట అతిథిగా రాష్ట్ర మంత్రి, ప్రముఖ సినీ నటుడు, నిర్మాత, పలువురు ప్రముఖులు హాజరవుతున్నట్లు వివరించారు. 2024 లో 45 మంది, 2025 లో 45 మంది, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేకంగా 10 పురస్కారాలు అందిస్తున్నామన్నారు. గత ఏడాదికి సంబంధించి ఉత్తమ జర్నలిస్టులను గతంలోనే ప్రకటించామని,ఈ ఏడాది 25 విభాగాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లోని ఒక్కో ఉమ్మడి జిల్లా నుండి ఒకరిని ప్రతిభ, అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేశాం అన్నారు. ఎంపిక కాబడ్డ వారికి రూ.5వేలు నగదుతో కూడిన పురస్కారం, ప్రశంసాపత్రం, రూ.20 లక్షల ప్రమాద బీమా అందజేయనున్నట్లు వెల్లడించారు. అక్షరాన్నే నమ్ముకుని ఎన్నో ఏళ్లుగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్న వారికి ఇటువంటి ప్రోత్సాహం ఎంతగానో ఉత్తేజాన్నిస్తుందని, వృత్తి పట్ల మరింత నిబద్ధతను, అంకిత భావాన్ని పాదుకొల్పడానికి దోహదపడుతుందని ఆశిస్తున్నామన్నారు. జర్నలిస్టు సంఘాలంటే పోరాటాలకు, సంక్షేమ కార్యక్రమాలకు మాత్రమే పరిమితమయ్యే మూస ధోరణికి పరిమితం కాకుండా జర్నలిస్టులను వృత్తిపరంగా ప్రోత్సాహించే వినూత్న కార్యక్రమానికి తమ తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం శ్రీకారం చుట్టడం సంతోషదాయకం అన్నారు. పురస్కారాలు అందుకున్న వారిలో అన్ని రకాల పత్రికల్లో, మీడియాలో పనిచేస్తున్న వారు,పలు జర్నలిస్టు సంఘాలకు చెందిన వారు ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు. జర్నలిస్టు ప్రతిభే ప్రామాణికంగా, అత్యంత పారదర్శకంగా పురస్కార గ్రహీతలను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలోనూ విశేష ఆదరణ పొందుతున్న తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం సభ్యులు, రాష్ట్ర, జిల్లా నాయకులు భారీగా తరలిరావాలని ఈ కార్యక్రమం విజయవంతంలో పాలుపంచుకోవాలని కోరారు. జర్నలిస్టులను గౌరవించడం అంటే మనల్ని మనం గౌరవించుకోవడమేనని, కావున జర్నలిస్టు సంఘాలకు, ప్రాంతాలకు, పత్రికలకు అతీతంగా ప్రతి ఒక్కరూ హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మేడవరపు రంగనాయకులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## సన్న బియ్యం పథకం నిరుపేదల కుటుంబాలకు భరోసా

నంగునూరు (ప్రజా జ్యోతి )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం శుక్రవారం రోజు నంగునూరు మండలం తిమ్మాయపల్లి గ్రామంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, డీలర్, గ్రామస్తులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా లిక్కి వెంకటరెడ్డి

- నియామక పత్రం అందజేసిన టిపిసిఎస్ అధ్యక్షులు మిద్దెల జితేందర్
- ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి కృతజ్ఞతలు

యాచారం, మార్చి 04 (ప్రజాజ్యోతి):




తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా మేడిపల్లికి చెందిన లిక్కి వెంకటరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు లాల్జీ దేశాయ్ జారీ చేసిన ఉత్తర్వులను శుక్రవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ అందజేశారు. కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్న తన సేవలు గుర్తించి కార్యదర్శిగా నియమించినట్లు వెంకటరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తానన్నారు. తను చేసిన సేవలు గుర్తించి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శిగా నియమించినందుకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ ఛైర్మన్ ముదిరెడ్డి కోదండ రెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి, చల్ల నరసింహా రెడ్డి, కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షులు మంఖాల దాసు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మస్కు నర్సింహాకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి చత్తీస్గఢ్‌లో ఆదివాసి జాతి హననాన్ని ఆపాలి

- జల్ జంగిల్ జమీన్ కోసం పోరాడుతున్న అడవి బిడ్డలను కాపాడుకుందాం
- సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు వై. మహేందర్

చేవెళ్ల ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి):




ఛత్తీస్‌ఘడ్‌లో ఆదివాసి జాతి హననాన్ని ఆపాలని ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని ఏప్రిల్ 8 2025 ఉదయం11 గంటలకు హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ దగ్గర ధర్నా చౌక్‌లో ప్రజా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు వై.మహేందర్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో సిపిఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు వై. మహేందర్ ఆధ్వర్యంలో ప్రజా ధర్నా కార్యక్రమం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వై. మహేందర్ మాట్లాడుతూ. ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎడతెగని విధంగా హత్యాకాండకు తెగబడుతున్నాయని అన్నారు. చత్తీస్గఢ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్కౌంటర్ల పేరిట హత్య గావిస్తున్నారని విమర్శించారు. ఈ హత్యాకాండను ప్రత్యేకించి ఆదివాసి జాతిని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమారుస్తున్న విధానాన్ని దేశంలోని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు,మేధావులు, ఆలోచనపరులు తీవ్రంగా వ్యతిరేకించి ఖండించాలన్నారు. దేశంలో ఇప్పటికే ప్రభుత్వ రంగాలను కార్పొరేట్‌కు కట్టబెట్టారని, నేడు అటవీ సంపదను అదానికి అప్పగించడానికి 2026 మార్చి నాటికి అడవుల నుండి ఆదివాసులను గెంటివేయడానికి ఆపరేషన్ కగార్‌ను తీసుకొచ్చిందని అన్నారు. దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసి ప్రజానీకం జల్, జంగిల్, జమీన్ ఇజ్జత్ హమారా హై అంటూ అడవిని, అడవిలోని సహజ సంపదలను రక్షించుకునేందుకు సాగిస్తున్న ఆదివాసీల విరోచిత పోరాటంపై క్రూర మరణకాండను అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని అన్నారు. ఆపరేషన్ కగార్ భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా తీసుకవచ్చారని వెంటనే ఉపసంహరించుకొని, అడవులను కాపాడాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అడవులను, అటవీ సంపదను కట్టబెట్టే ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్, ఏఐకేఎంఎస్ చేవెళ్ల డివిజన్ నాయకులు కొజ్జంకి జైపాల్, సిపిఐ ( ఎంఎల్ ) న్యూడెమోక్రసీ నాయకులు న్యాలట అశోక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ఉద్దేశం

- ఎన్ఎస్యుఐ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గోపలి పవన్
- సన్న బియ్యం పంపిణీ పథకం నిరుపేదలకు వరం
- సన్న బియ్యం పంపిణీని సద్వినియోగం చేసుకోవాలి

యాచారం, మార్చి 04 (ప్రజాజ్యోతి):



పేద ప్రజల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ఉద్దేశమని జిల్లా ఎన్ఎస్యుఐ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గోపలి పవన్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం కుర్మిద్దలో రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భం గా పవన్ కుమార్ ఇతరులు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలకు అనుగుణంగా సంక్షేమ పథకాలెన్నో విరివిగా అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాదరణను పొందుతుందన్నారు. సన్న బియ్యం పంపిణీ పథకం నిరుపేదలకు ఒక వరం అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. నిరుపేదలంతా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంది అంజి, మండలం బిసి సెల్ జనరల్ సెక్రెటరీ నీలం వెంకటేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయి చరణ్ , యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సముద్రల ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలు కడుపునిండా అన్నం తినేందుకే సన్న బియ్యం

-మాజీ ఎంపీపీ గంధారి లత నరేందర్ రెడ్డి



తొగుట ఏప్రిల్04 (ప్రజా జ్యోతి ) :

నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతోనే సన్న బియ్యం కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని మాజీ ఎంపీపీ గంధరి లత నరేందర్ రెడ్డి అన్నారు. సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఎల్ బంజార్ పల్లి గ్రామంలో నిరుపేదలకు చౌక ధరల దుకాణం ద్వారా ఇచ్చే సన్న బియ్యం కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకులు రేషన్ కార్డుదారులకు ఇచ్చిన దొడ్డ బియ్యం పురుగు తుంటేలతో నిండి ఉండేవని వాటిని తినలేక మరల దళారులకు విక్రయించే వారన్నారు. దానిని గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతోనే సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు.వీటి ద్వారా నిరుపేద కుటుంబంలో కడుపునిండా అన్నం తింటారు న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ అధికారి అమూత్తుల్. పంచాయతీ కార్యదర్శి బాల మణి.కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయి.కన్గల్ సో సైటి డైరెక్టర్ కృష్ణ గౌడ్.సత్యం.భాస్కర్. బిక్షపతి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యులు సాకులు చెప్తారు అసామాన్యులు సాధించి చూపిస్తారు

-పోతరాజు శ్వేత యాదగిరి ఏంబిబిఎస్ పట్టా సాధించడం వెంకట్రావుపేట్ కు గర్వకారణం



తొగుట ఏప్రిల్04 (ప్రజా జ్యోతి ):

మండలంలోని వెంకట్రావుపేట్‌కు చెందిన పోతరాజు శ్వేత ఏంబిబిఎస్ పట్టా పొందిన సందర్భంగా అంబేద్కర్ సమతా యూత్ సీనియర్ సలహాదారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వద్దే కిష్టయ్య ఆధ్వర్యం లో డాక్టర్ శ్వేత ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కడు పేదరికం నుండి ఏంబిబిఎస్ పట్టా పొందే వరకు సాగిన ప్రయాణం యువతి యువకులకు స్ఫూర్తి దాయకమని, చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయి,కడు పేదరికం లో ఉండి కూడా తన అకుంఠిత దీక్ష పట్టుదల తో తన తండ్రి స్వప్నాన్ని పూర్తి చేసి తన తల్లిపడ్డ కష్టాలకు ప్రతిఫలంగా నిలిచి కుటుంబానికి, గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. గ్రామంలోని యువతి యువకులు శ్వేతను ఆదర్శంగా తీసుకొని ఎన్ని అవాంతరాలు, అడ్డంకులు ఎదురైన బాగా చదువుకొని సన్మార్గం లో ప్రయాణిస్తూ గ్రామానికి మంచి పేరు తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సమతా యూత్ ప్రెసిడెంట్ భాను చందర్, వద్దే నందు, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గణేష్ ,జూపల్లి నర్సింలు, సిరిసిల్ల రాజేశం,స్వామి చరణ్,వినోద ,కానిస్టేబుల్ శృతి పాల్గొన్నారు

# పేదరికాన్ని జయించిన డా:స్వేత స్ఫూర్తిదాయకం

## - మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి ):

జ్ఞానం ను మించినది ఏది లేదని, చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు.మండలంలోని వెంకట్రావు పేటకు చెందిన పోతరాజు యాదగిరి - భాగ్యల కుమార్తె డా:స్వేత ఎంబిబిఎస్ పూర్తి చేసుకున్న సందర్భంలో ఆమెకు స్వీట్ అందించి సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది. డా: స్వేత తండ్రి యాదగిరి మొదటి నుండి కుమార్తెను డాక్టర్‌గా చూడాలని కలలు కన్నాడని, కుమార్తె కు బాసటగా నిలవడం జరిగిందన్నారు. అనారోగ్యంతో యాదగిరి దూరమైనా చెక్కు చెదరని ఉక్కు సంకల్పంతో తల్లి భాగ్య సహకారం తో ఎంబీబీఎస్ పూర్తి చేసుకోని తండ్రి కన్న కలలు నెరవేర్చడం జరిగిందన్నారు. నాడు రాజ్యాంగ నిర్మాత డా: బి ఆర్ అంబేద్కర్ నుండి మొదలు కొని నేటి డా: స్వేత వరకు కూడా ఉన్నత చదువులతోనే అనుకున్నది సాధించడం జరిగిందన్నారు..అంబేద్కర్ గారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి కుటుంబంలో



ఒక స్వేత తయారు కావాలన్నారు. పేదరికం లో ఉన్నాం అని బాధపడే వారు స్వేతను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు.. అభినందించిన వారిలో నాయకులు దబ్బీకారి పెంటోజీ, పిట్ల వెంకట య్య, బండారు స్వామి గౌడ్, పోతరాజు రవీందర్, పాత్కుల బాలేష్, ఈ దుగాళ్ల పర్శరాములు, పులిగారి లక్ష్మణ్, సుతారి రాంబాబు, పోతరాజు స్వామి, అజాం, శేఖర్, రాజు తదితరులు ఉన్నారు.

## అర చేతులలో భారత దేశపటం అద్భుతంగా డ్రా చేసిన అంతకపేట పాఠశాల విద్యార్థి

హుస్నాబాద్, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి):

అంతక పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న రాయికుంట రిత్విక రానా తనకు ఇచ్చినటువంటి పరిసరాల విజ్ఞానం ప్రాజెక్టు వర్క్ అయినటువంటి భారతదేశ పటాన్ని గీయడం జరిగింది. ఈ భారతదేశ పటాన్ని అట్టముక్కపై గీసి త్రివర్ణ పతాకంపై ఉండే రంగులతో భారతదేశాన్ని మూడు రంగుల మాయం చేసి భారతదేశంలో ఉన్న 28 రాష్ట్రాలు,ఆయా రాష్ట్రాలు ఎక్కడెక్కడ ఉన్నాయో ఆ రాష్ట్రం ఉన్న ప్రదేశాన్ని చూపిస్తూ అద్భుతంగా తయారు చేశారు. ఈ ప్రాజెక్టు వర్క్ చేసేటప్పుడు ఎంతో శ్రద్ధతో పటాన్ని డ్రా చేసి చేతిలో పట్టుకొని రాష్ట్రాలని గుర్తిస్తూ చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా పరిసరాల విజ్ఞానం గైడ్ టీచర్ అయినటువంటి బానోతు మోహన్ నాయక్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత ప్రాచీన దేశాల్లో భారత దేశం ఒకటి అన్నారు. భారతదేశానికి ఎన్నో వేల సంవత్సరాల చరిత్ర ఉందని అపారమైన జ్ఞాన సంపదకు నిలయమైనదన్నారు. శాంతిని బోధించే మతాలు భారత దేశంలోనే రూపుదిద్దుకున్నాయన్నారు. ఆర్య భట్ట, పరహామీరుడు, చరకుడు, సుశ్రుతుడు, పతంజలి మొదలైన ఎంద రో శాస్త్రవేత్తలు, ఋషులు, గణిత, ఖగోళ, యోగ, వైద్య విజ్ఞాన శాస్త్రాల లో ప్రపంచానికి అద్భుతమైన జ్ఞానాన్ని అందించిన ఘన కీర్తి మన భారత దేశముదన్నారు. మనదేశంలో 29 రాష్ట్రాల్లో ప్రస్తుతం 28



రాష్ట్రాలు, 22 భాషలు రాజ్యాంగం గుర్తించిన భాషలు, భిన్న సంస్కృతి సాంప్రదాయాల సమ్మేళనంతో భారతదేశం ఉందన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా వీరాజిల్లుతుందని వివరించారు. అలాంటి భారతదేశం కలిగిన మనమందరం భారతీయు లం అన్నారు. విద్యార్థులకు చిన్నప్పటినుండే రాష్ట్రాల పైన అవగాహన పెంచుకోవడం కోసం ప్రాజెక్టు ఇవ్వడం జరిగిందన్నారు.

## గాంధీ, అంబేద్కర్ ను సాధారణీకరించడానికి బీజేపీ యత్నం

నంగునూరు: (ప్రజా జ్యోతి )

గాంధీ అంబేద్కర్ నెహ్రూ వంటి జాతీయ నాయకుల నాయకత్వాన్ని బీజేపీ సాధారణీకరించడానికి ప్రయత్నిస్తోందని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ఆరోపించారు. రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌ను అవమానించేలా పార్ల మెంటులో వ్యాఖ్యలను చేసిన హోం మంత్రి అమిత్ షాను కేంద్ర మంత్రి వర్గం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. మండలంలోని నర్మేట మైసం పల్లి అప్పాలాయ చెరువు గ్రామాల లో శుక్రవారం జై బాపు, జై భీమ్, జై



సంవిధాన్ భారత రాజ్యాంగ సంరక్షణ, దేశ ప్రజా సంరక్షణ పాదయాత్ర నిర్వహించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ దశాబ్దాలుగా అంబేద్కర్‌ను అవమానించి, రాజ్యాంగాన్ని కించపరుస్తూ వచ్చినా పాదయాత్ర ద్వారా ప్రజలకు తెలియజేస్తామని అన్నారు. డాక్టర్ అంబేద్కర్ వారసత్వ విలువలను కాపాడటానికి దేశ వ్యాప్తంగా గ్రామాలు పట్టణాలను ఐక్యత, సామాజిక న్యాయం సందేశం తో అనుసంధానించేందుకు పాదయాత్రను జాతీయ పార్టీ ఆదేశాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హోం మంత్రి అమిత్ షాకి మద్దతు ఇవ్వడం ద్వారా డాక్టర్ అంబేద్కర్‌ను అవమానించడంలో ప్రధాని నరేంద్ర మోడీ భాగస్వామి అయ్యారని మండిపడ్డారు.భారతీయ జన సంఖ్యలో 90 శాతం మందికి వ్యతిరేకంగా బిజెపి పన్నుతున్న కుట్రలను కరపత్రాల ద్వారా వెల్లడి స్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర ఇంచార్జిలు, బొమ్మల యాదగిరి, ముత్యాల యాదగిరి. నంగునూరు మండల అధ్యక్షు డు తప్పెట్ల శంకర్. కొమ్మూరి రాజిరెడ్డి .ఎల్లం యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అచ్చిన సత్తయ్య గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్ అశోక్ రాజు కృష్ణ యాదగిరి దుర్గయ్య పాల్గొన్నారు.

## సాయికృప విద్యార్థుల అవగాహన కార్యక్రమం




ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :

పాలిథిన్ పేపర్‌తో తయారు చేసిన ప్లేట్స్ వాడడం ఆరోగ్యానికి హానికరమని, జంక్ ఫుడ్ ఆహారంగా తీసుకోవడం వలన పిల్లల్లో ఉబకాయం సమస్య తలెత్తుతోందని సాయికృప విద్యాలయం ప్రిన్సిపల్ వనజ తెలిపారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలంలో దుద్దెడ, అంకిరెడ్డిపల్లితో పాటు పలు గ్రామాల్లో సాయికృప విద్యాల యం ప్రిన్సిపల్ వనజ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు ఇంటింటికీ వెళ్లి పేపర్ ప్లేట్ల వాడకం వల్ల కలిగే నష్టాలను వివరించి వాటిని వాడడం వల్ల ఆరోగ్యానికి, పర్యావరణానికి ఎలా నష్టం కలగజే స్తున్నాయో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పిజ్జా, బర్గర్, చిప్స్ వంటి జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల పిల్లల్లో ఉదర సమస్యలు, ఇతర అనారోగ్య లక్షణాలు తలెత్తుతాయని, వాటిని తినడం మానేసి పల్లి, నువ్వులు, బెల్లం వంటి బలవర్ధక పదార్థాలను ఆహారంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఇన్చార్జి పంజా రమేష్ యాదవ్, ఉపాధ్యాయ బృందం నాగరాజ్, అమర్, శైలజ, స్వాతి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిసి డ్రైవర్ పై దాడి చేసిన ఇద్దరిపై కేసు నమోదు

ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :

ఆర్టీసీ డ్రైవర్ కు పై దాడి చేసిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు త్రీటౌన్ సీఐ విద్యాసాగర్ తెలిపారు. ఈ నెల 1 వ తేదీన జనగామ డిపోకు చెందిన ఆర్.టి.సి బస్సులో దుద్దెడ గ్రామనికి చెందిన యం.ఎ. జావిద్, ఎస్.కె. షమీమ్‌లు సిద్దిపేటలో బస్సు ఎక్కి దుద్దెడ మసీద్ వద్ద బస్సు ఆపమనగా అందుకు డ్రైవర్ ఇది హైవే రోడ్డు ఇక్కడ ఆపడం కుదురదని చెప్పి ముందుకు వెళ్ళి దుద్దెడ స్టేజి వద్ద బస్సు ఆపడంతో అడిగిన చోట బస్సు ఎందుకు అపలేదని యం.ఎ. జావిద్, ఎస్.కె. షామీమ్ లు ఇద్దరు కలిసి డ్రైవర్ నరేందర్ రెడ్డి ని భూతు మాటలు తిట్టి దాడి చేశారు. అడ్డు వెళ్ళిన కండక్టర్ శ్రీనాథ్ ను కూడా భూతుమాటలు తిట్టి దాడి చేశారు. బస్సులో ఉన్న ప్రయాణికులు అడ్డుకోవడంతో వారు ఇద్దరు వెళ్లిపోయినారు. ఆర్.టి.సి డ్రైవర్ నరేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు పై ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ తెలిపారు.

## ఆంజనేయ స్వామి ఆలయానికి హుండీ బహుకరణ

కొమురవెల్లి, ఏప్రిల్ 04,(ప్రజాజ్యోతి)

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం రాంసాగర్ గ్రామంలో ఉన్న శ్రీ వీర ఆంజనేయస్వామి ఆలయా నికి శుక్రవారం హైదరా బాద్ కి చెందిన దేవులపల్లి అశోక్ స్వామి వారికి



హుండీని బహుకరించి తమ మొక్కును చెల్లించు కున్నారు. అంతకుముందు ఆలయంలో ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు మరియు ఎసి రెడ్డి మల్లారెడ్డి, నరసింహారెడ్డి, సిహెచ్ విజేందర్ రెడ్డి,పాకనాటి కొండలు,తాడూరి భాస్కర్ తాడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు రాంసాగర్ ప్రజలు దేవులపల్లి అశోక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం





- ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి
- ప్రభుత్వ బాలికల పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ కి ధీటుగా తయారు చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్ర వారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాల వార్షికోత్స వంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యుత్ బిల్లులు ప్రభుత్వమే చెల్లిస్తుం దన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్ లు చేపట్టి వారిలో ఉన్న అసంతృప్తి తొలగించిందని పేర్కొన్నారు. అన్ని పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని మీకు మద్దతుగా నేనుంటా అన్నారు. ప్రతి గ్రామం లో తల్లిదండ్రులను కలిసి ఉపాధ్యాయులు ఒక భరోసా కల్పించాలన్నారు. 10 మంది ఉపాధ్యాయులు 30 మంది విద్యార్థులు ఉంటే అసహేతు కంగా ఉందన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచి పోటీతత్వాన్ని పెంచేలా శ్రమ పడాలని మీతో పాటు నేను వస్తా అన్నారు. అందరం ప్రభుత్వ పాఠశాలల్లో చదివి వచ్చిన వాళ్ళమే అని తెలిపారు. ఉపాధ్యాయులు ఎన్నో ట్రెయిన్డ్ పరీక్షలు రాసి వచ్చారని ప్రభుత్వం ఇంత మౌలిక వసత లు కల్పిస్తున్న విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందన్నారు. రేపు తెలంగాణ భవిష్యత్ కి మీరే ఆస్తి అందరూ బాగా చదువుకోవాలన్నారు. మీ తల్లిదండ్రులు కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారని తల్లిదండ్రులకు విద్యార్థు లు పుట్టిన ఊరుకు మంచి పేరు తేవాలన్నారు. బాగా చదువుకొని భవిష్య త్ కి పునాదులు వేయండి మీ అందరికీ శుభాకాంక్షలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగ మూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొరిశెట్టి శివయ్య, మాజీ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ అక్కు శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, మున్సిపల్ కమిషనర్ మల్లి కార్జున గౌడ్, ఇతర ముఖ్య నేతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పండుగ నిర్వహించుకోవాలి సిఐ లతీఫ్

తొగుట ఏప్రిల్04 (ప్రజా జ్యోతి): శ్రీరామనవమి పర్వదిన పండుగ సందర్భంగా తొగుట సీఐ లతీఫ్, దౌల్తాబాద్ ఎస్ఐ ప్రేమ్ దీప్, తొగుట ఎస్ఐ రవికాంత్ రావు, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, ఆధ్వర్యంలో కుకునూరుపల్లి, తొగుట, దౌల్తాబాద్, పోలీస్ స్టేషన్ల ఆవరణలో పీస్ కమిటీ శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొగుట సిఐ లతీఫ్ మాట్లాడుతూ శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే శోభ యాత్రలు శాంతియుత ప్రశాంతమైన వాతావరణం లో నిర్వహించాలని సూచించారు. జాతి మతం కులం వర్గం అనే భేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసిగా ఉండడం చాలా ముఖ్యమని తెలిపారు ఏదైనా సంఘటన జరిగితే మత పెద్దలు కుల పెద్దలు ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించే విధంగా పలు చర్యలు చేపట్టాలని సూచించారు. మరియు ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని సూచించారు. ఈ మధ్యకాలంలో ఏ చిన్న సంఘటన జరిగినా చాలామంది సోషల్ మీడియాల ద్వారా వైరల్ చేయడం జరుగుతుంది, అలాంటి పరిణామాలు సమాజానికి మంచిది కాదని సూచించారు. అన్ని మతాలను కులాలను గౌరవించుకుంటూ సమాజం లో ముందుకు వెళ్లడం చాలా ముఖ్యమని తెలిపారు. తప్పు చేసిన వారిని చట్టం తప్పకుండా శిక్షిస్తుందన్నారు. ముఖ్యంగా యువతతో ఎక్కడికి వెళుతున్నారు ఏం చేస్తున్నారు వారిపై ఒక నిఘా పెట్టాలని సూచించారు, శ్రీరామనవమి సందర్భంగా జరిగే శోభాయాత్రలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. యువత మంచి మంచి ఆలోచనలు




సూచించారు. ఆవేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుని భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే మంచిని స్వీకరించాలని చెడును త్రుంచివేయాలని తెలిపారు. సోషల్ మీడియా యువత భావజాలాలకు అనుకూలంగా తీసుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో మతాలకు కులాలను రెచ్చగొట్టే విధంగా ఇతర మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎవరైనా పోస్టులు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అట్లాంటివి కుల పెద్దలైన మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు తెలియపరచాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ మతాలకు చెందిన పెద్దలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 6న పాలెం వెంకన్న స్వామి కళ్యాణం

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి



బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ అలర్మేల్ మంగా సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 6న ఆదివారం నాడు శ్రీరామ నవమి సదర్భంగా ఉదయం 10 గంటల ఆలయ ఆవరణలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా వేదమూర్తులైన బ్రాహ్మణులచే వేద మంత్రోచరణల మధ్య శాస్త్రోక్తంగా జరపనున్నట్లు ఆలయ వంశపారపర్య ధర్మకర్త మనుసాని విష్ణుమూర్తి,ఆలయ కార్యని ర్వాహాధికారి సి.హెచ్. రంగారావు లు తెలిపారు. కళ్యాణంలో పాల్గొనే భక్తులు 1516/-రూపాయలు చెల్లించి దంపతులు సాంప్రదాయ వస్త్రాలలో పాల్గొనాలని కోరారు కోరారు.అనంతరం కళ్యాణ దాతలకు స్వామి అమ్మవారి శేష వస్త్రాలు, తలంబ్రాలు ప్రసాదాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. వివరాలకు ఫోన్ నంబర్ 8074776229లో సంప్రదించాలన్నారు.

# నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ



చిన్నకోడూర్, ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి): మండల పరిధి మల్లారం గ్రామంలోని రేషన్ షాప్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్నబియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్స్ కౌన్సిలర్ షాకి ఆనంద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు అనేక రకాల సంక్షేమ పథకలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్న మన్నారు. ప్రతి యూనిట్కు 6 కిలోల చొప్పున సన్నబియ్యం ఇవ్వడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు మోహన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ రాజు, ఎన్ ఎస్ యు ఐ గ్రామ శాఖ అధ్యక్షులు కర్రె .మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మధు, గ్రామ శాఖ అధ్యక్షులు మోహన్, వినోద్ పరుశరాములు, డీలర్ లావణ్య,తదితరులు పాల్గొన్నారు.

# లట్టుపల్లిలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 04 ప్రజా జ్యోతి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని బిజినపల్లి మండలంలోని లట్టుపల్లి గ్రామంలో శుక్రవారం నాడు ప్రభుత్వ చౌకధర దుకాణం లో రోజున ఉచిత సన్న బియ్యాన్ని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు గౌరవ డాక్టర్ రాజేష్ రెడ్డి గారి సూచన మేరకు మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అభిమానులు సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు మూడవత్ గోవింద్ నాయక్ మాట్లాడుతూ ప్రతి పేదవాడు రేషన్ షాపులలో తప్పనిసరిగా సన్నబియ్యాన్ని ప్రతినెల పొందాలని, గిరిజనుల సంక్షేమం కోరడం, పేదల ఆకలి తీర్చే ప్రభుత్వం ఈ ప్రభుత్వమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామల మాజీ సర్పంచులు చందులాల్ నాయక్, వెంకటయ్య, తిరుపతి రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, పూల్య నాయక్,యాదయ్య, మహేష్, రాజేష్ కుమార్, వెంకటస్వామి, సుధాకర్ రెడ్డి వివిధ గ్రామాల పెద్దలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి



జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ బీసీ కాలనీలో కరెంట్ ఆఫీస్ పక్కన నివాసం ఉంటున్న బుడగ జంగాల కుటుంబానికి చెందిన యువకుడు సాయి కుమార్ (20) శుక్రవారం ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి




నాగర్ కర్నూల్, ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ పట్టణంలోని LIC ఆఫీస్ పక్కన పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ కోటయ్య, హబీబ్ ఉర్ రెహమాన్, మాజీ కౌన్సిలర్లు సునీంద్ర, నిజాం యుద్దీన్, మహిళా సభ్యులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నర్వ ఏప్రిల్ 04 ప్రజా జ్యోతి :



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని నర్వ మండలంలోని కల్వాల గ్రామంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. కొత్తగా వచ్చిన 64 రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరిచేలా చేయడమే అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించ బడిందని తెలిపారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేస్తామని తెలిపారు. బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంకా రేషన్ కార్డు రానివాళ్లు ఎవరైనా ఉంటే ఆన్లైన్లో దారఖాస్తూ చేసుకోవాలన్నారు.దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను పరిశీలించి తక్షణమే రేషన్ కార్డులను అందించేవిధాంగా చూడాలని తహసీల్దార్ మల్లారెడ్డిని ఆదేశించారు. కల్వాల గ్రామంలో రేషన్ కార్డు లబ్ధిదారులు ఎక్కువగా ఉన్నారని, అదనంగా ఇంకో రేషన్ షాప్ ను మంజూరు చేయాలని గతంలో పలుమార్లు అధికారులను కోరడం జరిగిందని, ఇంతవరకు ఎవరు కూడా స్పందించలేదని గ్రాస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ ప్రజలు కల్వాల నుండి పంచాలింగాల్, కర్ని గ్రామాలకు వెళ్లేందుకు రోడ్డు లేకపోవడంతో రోడ్డును వేయించాలని ఎమ్మెల్యే ను కోరగా రెండు గ్రామాలకు వెళ్లేందుకు మెటల్ రోడ్డును వేసేందుకు కావాల్సిన ఏర్పాట్లకు నివేదికలు పంపించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మధ్యాహ్న భోజనం సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలనీ కోరగా రూ.10 లక్షల సొంత నిధులను కేటాయించారు. సీపూర్ బిటి రోడ్డు నుండి హై స్కూల్ వరకు రోడ్డు వేయించాలని ఎమ్మెల్యేను కోరగా తక్షణమే సిసి రోడ్డు వేయాలని అధికారులకు సూచించారు. అనంతరం కల్వాల్ గ్రామంలో నిర్వాహకుడు డేవిడ్ ఏర్పాటు చేసిన నూతన సిఎస్సి సెంటర్ ను ఎమ్మెల్యే ప్రారభించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మల్లారెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్, ఉపాధ్యక్షుడు శరణప్ప,జిల్ల నాయకులు కృష్ణ రెడ్డి,జగన్ మోహన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి సుధాకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి ఆయా గ్రామాల డీలర్లు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని అవమానిస్తే మట్టిలో కలిసిపోతారు

సిద్ధిపేట (ప్రజా జ్యోతి)



భారత రాజ్యాంగాన్ని అవమానిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం త్వరలోనే మట్టిలో కలిసిపోతుందని సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరి కృష్ణ సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో ఏఐసిసి ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను ఒకటవ వార్డ్ ఇంచార్జ్ మెరుగు రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజవర్గ ఇంచార్జ్ పూజలహరికృష్ణ సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం ఏర్పడడంతో దేశ విదేశాలు తిరిగి అధ్యయనం చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అందరి బాగోగులు కోసం రాజ్యాంగాన్ని రచించారు అని అన్నారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి రాజ్యాంగం రాస్తే ఆ వ్యక్తిని అవమానించేలా కేంద్ర బిజెపి ప్రభుత్వం అవమానం చేస్తున్నది అని అన్నారు. అధికార అహంతో రాజ్యాంగాన్ని కేంద్ర మోదీ ప్రభుత్వం అవహేళన చేస్తున్నది అని అన్నారు. అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదని ప్రజలు త్వరలోనే మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించుతారు అని అన్నారు. రాజ్యాంగాన్ని మనం అందరం కలిసి పరిరక్షించుకోకపోతే మన హక్కులు కూడా కేంద్ర ప్రభుత్వం హరించుకుపోతుంది అని అన్నారు. ప్రజలంతా మేల్కొని కేంద్ర ప్రభుత్వానికి సిగ్గు వచ్చేలా నిరసన తెలుపుదాం అని అన్నారు. ఆదాని అంబానీ లాంటి బడా బడా వ్యాపారస్తులకు మేలు కల్పించేందుకు రాజ్యాంగంలో మార్పు తెస్తున్నారు అని అన్నారు. ఇకనైనా మోడీ చెంపలు వేసుకుని అన్ని వర్గాల వారికి క్షమాపణ చెప్పేలా అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చకుండా తగిన బుద్ధి చెబుదాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి. మార్క సతీష్ గౌడ్ ముద్దం లక్ష్మి పయ్యావుల ఎల్లం సాకి ఆనంద్ రియాజ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కస్తూర్బా స్కూల్లో విద్యార్థులకు క్రీడా వస్తువులు అందజేసిన గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి

రాయపోల్ ఏప్రిల్ 04 ప్రజా జ్యోతి




రాయపోల్ మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో క్రీడ సామాగ్రిని అందజేసిన గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ ఎస్సై రఘుపతి స్నేహితురాలు సిహెచ్. ప్రశాంతి రెడ్డి (అమెరికాలో సాఫ్ట్వేర్ ఇంజనీర్) కేజీబీవీలో ఆట వస్తువులు కొరతగా ఉన్న విషయం ఆమెకు తెలియజేయగా ఆమె వెంటనే స్పందించి పదివేల విలువైన ఆట వస్తువులను కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఏసీపీ పురుషోత్తం రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం క్రీడ సామాగ్రిని పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం ఆటవస్తులను పంపించిన ప్రశాంతి రెడ్డిని ఏసిపి ప్రత్యేకంగా అభినందించారు. చదువుతోపాటు ఆటల్లో కూడా పాల్గొని విద్యార్థులు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. విద్య నేర్చుకోవడంతో పాటు ఆరోగ్యాన్ని కాపాడు కోవడానికి ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. పిల్లలకు ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మహిళలు, బాలికల రక్షణకు ఎల్లవేళలా అందు బాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. మంచిగా చదువుకొని ఉన్నంత స్థానాల్లో స్థిరాపడాలని, తల్లిదండ్రులు ఆశయాలు నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట సీఐ లతీఫ్, రాయపోలు ఎస్సై రఘుపతి, కస్తూర్బా పాఠశాల ఎస్ఓ సుగంధ లత, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చదువు ఆటలు సమానంగా చూడాలి గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి.

రాయపోల్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి



రాయపోల్ మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఆట వస్తువులు పంపిణీ చేసిన గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి, తొగుట సిఐ లతీఫ్, రాయపోల్ ఎస్ఐ రఘుపతి చదువు ఆటలు సమానంగా చూడాలి. శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలి, ఆరోగ్య పరిరక్షణకు ప్రతిరోజు వ్యాయామం చేయాలి. రాయపోల్ మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా బాలికల పాఠశాలలో ఆట వస్తువులు లేవని రాయపోల్ ఎస్ఐకి పాఠశాల ప్రిన్సిపల్ తెలియజేయగా ఎస్ఐ రఘుపతి వెంటనే తన స్నేహితురాలైన సిహెచ్ ప్రశాంతి రెడ్డి (సాఫ్ట్వేర్ ఇంజనీర్ అమెరికా) గారికి విషయం తెలియపరచగా వెంటనే స్పందించిన ప్రశాంతి రెడ్డి పదివేల రూపాయల విలువగల ఆట వస్తువులు పంపించగా ఈరోజు గజ్వేల్ ఏసీపి గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూలి ఆట వస్తువులు పంపించిన ప్రశాంతి రెడ్డిని అభినందించారు, అదేవిధంగా పిల్లలు కూడా చదువుతోపాటు ఆటల్లో పాల్గొంటూ మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. చదువుకు మరియు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రాముఖ్యత ఇవ్వాలని తెలిపారు. పిల్లలకు ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మహిళల రక్షణకు మహిళల పిల్లల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మంచిగా చదువుకొని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. పిల్లలపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారని మీరు శ్రద్ధగా చదివి మంచి స్థానాల్లో ఉంటే తల్లిదండ్రులకు అంతకు మించిన సంపద ఆనందం మరి ఏది ఉండదని తెలిపారు.ఈ కార్యక్రమంలో తొగుట సీఐ షేక్ లతీఫ్, రాయపోల్ ఎస్సై రఘుపతి, కేజీబీవీ ఎస్ఓ సుగంధ లత, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.